ధర్మఘంటి
జాతీయ తెలుగు దినపత్రిక
TELTEL/2012/47103
నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 157 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శనివారం, 6 సెప్టెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 1
Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని

## జీఎస్టీ 2.0 సంస్కరణలు వినియోగ ఆధారిత వృద్ధికి చోదక శక్తి

జీఎస్టీ కౌన్సిల్ తాజా రేట్ల తగ్గింపు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ గురువారం ప్రకటనలో తెలిపారు. కంపెనీ రిటైల్ విభాగంలోని అన్ని వస్తువులపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) రేట్ల తగ్గింపును అమలు చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకున్న జీఎస్టీ 2.0



### పాలకులే నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే

# అభివృద్ధి ఎలా సాధ్యం

- రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదు
- మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది
- ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది
- కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది'

హైదరాబాద్

రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. - మిగతా3లో

# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

- పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..
- తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని
- గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదు
- విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలి
- కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. విద్యా రంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో - మిగతా3లో



# భారత్‌కు దూరమయ్యాం!

- "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా"
- ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు
- ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనేది అమెరికాలోచర్చ



# అవి తప్పుదారి పట్టించేవి

- పీటర్ నవారో వ్యాఖ్యలపై మండిపడిన భారత్
- "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి
- మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి"
- పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయి
- అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనం

# కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

- 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి.
- మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా-భారత్‌ను దగ్గర చేశాయి
- ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్-అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ





# మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

- న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం
- నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళిక

### రాజ్‌గోపాల్‌రెడ్డి విషయంలో

# కొంత కన్ఫ్యూజన్



- పార్టీలో బ్రేకులే కాదు సడెన్ బ్రేకులు కూడా ఉంటాయి
- సీబీఐతో కాకుండా రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే బద్నాం చేసేవారు
- సీబీఐ కంటే మరో మార్గం కనిపించడం లేదు
- ఆ దర్యాప్తు సంస్థలోనూ అనేక లొసుగులు ఉన్నాయి.

# ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం



- తెలంగాణకు యూరియా రాక..
- యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ
- వచ్చే 20 రోజులు.. రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా
- మరో 9039 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుంది
- రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుంది

హైదరాబాద్

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వం చెప్పిన గుడ్ న్యూస్‌తో ఎట్టకేలకు రైతలకు యూరియా కష్టాలు తీరనున్నట్లు కనిపిస్తున్నాయి. యూరియాపై ప్రభుత్వం చేసిని కసరత్తుకు ప్రతిఫలంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియాను సరఫరా చేసింది. శుక్రవారం రాష్ట్రానికి 11, 181 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా - మిగతా3లో



# వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది

- ఈ నెలాఖరికి పట్టాలెక్కనున్న తొలి రైలు
- ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.
- ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి

## సంపాదకీయం

# అమెరికాను కట్టడి చేయలేమా!

భారత్‌లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణ రంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడూ వ్యతిరేకించడమేనా? అమెరికా పని. ఇలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయవాదంతో మనం వలస పాలనను పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలనను కూడా పారదోలాలి. అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయాత్మక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. అమెరికాకు మనవాళ్లు ఇంత చేస్తున్నా.. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం న్యాయమే కదా! అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగా గుర్తించాలంటే అమెరికా కనుసనాల్లో ఉండాల్సిందేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు. అమెరికాతో మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు. మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు.. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా, డాక్టర్స్‌గా ఇతర సేవా రంగాలు, అమెరికా శాస్త్ర సాంకేతిక రంగాలలో తోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కులేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజం నుంచి పెట్టుబడిదారి సమాజం వైపు అడుగులు వేశాం. దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసనల్లో ముఖ్యంగా అమెరికా విధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది. 78 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆదేశాలను పాటించాలని ఇండియా ను బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలినియర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది. బడా బుర్జువా వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను, దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకో గలదా? అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా తమ పెట్టు బడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది. నేడు ప్రభుత్వ పాలన పెట్టు బడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలో మమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికీ ఏమీ మనం తీసిపోం. చైనాలో చాలామంది మంత్రులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నిష్ణాతులు కావడం వలన అక్కడ ప్రజలు పాలన ఉత్పత్తి ప్రపంచ పోటీని తట్టుకొని అగ్రరాజ్యం అమెరికాను కూడా భయపెడుతున్నది. అటువంటి ప్రభుత్వాలు మనకు ఏవి? నరేంద్ర మోడీ, నెహ్రూ మాదిరి కాకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. పారిశ్రామిక విధానాలలో అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ ఎరువులు, తదితర రంగాలు అభివృద్ధి కోసం మనం ప్రయత్నం చేయాలని 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇది నెహ్రూ విధానాల కన్నా భిన్నమైనది. స్వావలంబన దిశగా మనదేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ మార్కెట్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవడానికి ఏం చేయాలో ప్రణాళిక రూపకల్పన జరగాలి. ఇప్పుడు అగ్రరాజ్యాన్ని సవాల్ చేసే రీతిలో అభివృద్ధి మన దేశంలో జరగాలి. స్వావలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సామ్రాజ్యవాద పెత్తనం నుండి మన దేశం బయటపడాలి. అమెరికా చేస్తున్న ఎలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ వాదంతో మనం వలస పాలన పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలన కూడా పారదోలాలి. దేశాన్ని గ్లోబలైజేషన్ అనగా అమెరికా, యూరోప్ దేశాలపై ఆధారపడే ప్రభుత్వ విధానాల నుంచి తప్పించి స్వయం పోషకత్వ విధానాల వైపు ప్రభుత్వ విధానాలు ఉండాలి. ప్రపంచ ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న ఈ సుంకాల వలయం నుంచి బయటకు రావాలంటే మన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలి. మరలా వలస పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి, స్వదేశీ వస్త్రాలైన ఖాదీ ధరించినట్లుగా ప్రస్తుతం భారతీయులు తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని మనం గుర్తించాలి. ముందుగా మన అవసరాలు తీర్చుకోవాలి. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ స్వయం పోష కత్వానికి ప్రాధాన్యతనివ్వాలి.

# పరమాణు సిద్ధాంత కర్త జాన్ డాల్టన్



ద్రవ్యం, పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశోధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత శాస్త్రవేత్త, జాన్ డాల్టన్. రసాయన శాస్త్రం అభివృద్ధికి, పదార్థాల న్నింటికీ విద్యుత్ ధర్మం ఉందనడానికి, అణుశక్తి వినియోగానికి డాల్టన్ పరమాణు సిద్ధాంతమే బాటలు పరిచింది. ఆయన వాతావరణ శాస్త్రం, వర్ణాంధత్వం మీద కూడా పరిశోధనలు చేశాడు. అణు సిద్ధాంతానికి ఆధునికతను సమకూర్చినవాడుగా చంద్రుడి మీద ఒక క్రేటర్ కు ఈయన పేరు పెట్టారు. ఇంగ్లండ్ లోని ఈగల్స్ ఫీల్డ్ గ్రామంలో ఓ పేద చేనేత కార్మికుడి అయిదుగురి సంతానంలో ఒకడుగా 1766 సెప్టెంబరు 6న పుట్టిన డాల్టన్ చిన్నతనంలోనే సైన్స్, గణితం, ఇంగ్లిషుల్లో పట్టు సాధించాడు. వాతావరణ శాస్త్రం (మెట్రియాలజీ)పై ఆసక్తి పెంచుకుని పరిశీలనకు కావలసిన పరికరాలను స్వయంగా రూపొందించు కున్నాడు. వాతావరణ పీడనం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ లాంటి విషయాలను రోజూ నమోదు చేసుకోవడాన్ని ప్రారంభించి జీవితాంతం కొనసాగించాడు. చనిపోయే చివరి రోజు వరకు ఆయన నమోదు చేసిన అంశాలు 2 లక్షల పైమాటే అంటే ఆయన నిర్విరామ కృషి అర్థం అవుతుంది. స్కూల్లో పిల్లలకు చదువు చెప్పడం, తండ్రికి సాయపడడంతో పాటు లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయుడుగా, వాతావరణ శాస్త్రవేత్తగా, రంగు అంధత్వంపై నిపుణుడుగా రూపుదిద్దుకున్నా, ఇరవై ఏడేళ్లకల్లా కళాశాల అధ్యాపకునిగా చేరినా పరిశోధనలు మానలేదు. మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీ, ఆయనకు ఉత్తేజపరిచే మేధో వాతావరణం మరియు ప్రయోగశాల సౌకర్యాలను అందించింది. ఇంగ్లండ్‌లోని కొండలు, లోయలు, పట్టణాలు తదితర ఎన్నో ప్రాంతాల్లో వాతావరణాన్ని పరిశీలించి, ఎక్కడైనా గాలి సమ్మేళనం ఒకేలా ఉందని తేల్చుకున్నాడు. అలా ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా 'పాక్షిక పీడన సిద్ధాంతం' చెప్పగలిగాడు. ఆపై రసాయన చర్యలపై దృష్టి సారించి పరమాణు సిద్ధాంతాన్ని అందించాడు. పరమాణువులు ఎలా సంపర్కం చెందుతాయో తెలిపేలా మూలకాలకు డాల్టన్ ఏర్పరిచిన సంకేతాలకు ఇప్పటికీ అదే ప్రాధాన్యత ఉంది. అలాగే మూలకాలు సమ్మేళనంగా ఏర్పడే అంశానికి సంబంధించి 'నిర్దుష్ట అనుపాత నియమం', బహుళ అనుపాత నియమం నిర్వచించాడు. వాతావరణ పీడనాన్ని సూచించే భారమితి, తేమని తెలిపే హైగ్రోమీటర్, మేఘాలు ఏర్పడే విధానాలు, వర్షపాతం, బాష్పీభవనం, తుషారస్థానం గురించిన పరిశోధనలు డాల్టన్ చేసినవే. తన పరిశోధనలకు ఎన్నో డాక్టరేట్లు, పురస్కారాలు పొందాడు. లావోయిసియర్, అతని అనుచరులు భావించినట్లు గాలి ఒక విశాలమైన రసాయన ద్రావకం కాదని , ఒక మిశ్రమంలో ప్రతి వాయువు ద్వారా వచ్చే ఒత్తిడి స్వతంత్రంగా ఉండే ఒక యాంత్రిక వ్యవస్థ ఇతర వాయువుల ద్వారా ఒత్తిడి, మరియు మొత్తం పీడనం ప్రతి వాయువు పీడనాల మొత్తం అని వివరించాడు. ఏకపక్ష వ్యవస్థను ఉపయోగించి, సమ్మేళనాల శాతం కూర్పుల నుండి పరమాణు బరువులను లెక్కించడం కొన సాగించాడు. మిళితం చేయగల రెండు అంశాలు ఉంటే, వాటి కలయికలు ఒక నిర్దిష్ట క్రమంలో సంభవిస్తాయని పేర్కొన్నాడు. డాల్టన్ తన అణు సిద్ధాంతాన్ని 1808 లో ప్రతిపాదించాడుబీ సిద్ధాంతాన్ని శాస్త్రవేత్తలు విశ్వవ్యాప్తంగా ఆమోదించడానికి మరో శతాబ్దం గడిచింది. డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రకారం... అన్ని పదార్థాలను విడదీయరాని మరియు నాశనం చేయలేని అణువులను విభిన్న ద్రవ్యరాశి మరియు లక్షణాలతో కలిగి ఉంటుందని సూచించింది. దీని కలయిక వాటి మూలకాల యొక్క భౌతిక స్వభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక మూలకం యొక్క అన్ని పరమాణువులు ఒకేలా ఉంటాయి. వివిధ మూలకాల అణువులు పరిమాణం మరియు ద్రవ్యరాశిలో విభిన్నంగా ఉంటాయి. పరమాణువుల విభిన్న సంఖ్యా కలయికల ద్వారా సమ్మేళనాలు ఉత్పత్తి చేయబడతాయి. ఆంటోయిన్ లావోసియర్ మరియు జోసెఫ్ ప్రౌస్ట్ రచనలను అధ్యయనం చేయడం, విస్తరించడం ద్వారా డాల్టన్ బహుళ నిష్పత్తిలో నియమాన్ని అభివృద్ధి చేశారు (మొదటి సారిగా 1803 లో సమర్పించారు). వివిధ ఉష్ణోగ్రతలలో గాలి ద్వారా నీటి ఆవిరిని శోషించడం, బాష్పీభవనం, వాయువుల ఉష్ణ విస్తరణపై ఆయనచేసిన కృషి, డాల్టన్ యొక్క పాక్షిక ఒత్తిళ్ల నియమావళికి దారితీసింది. ఇది అణువు యొక్క ఆధునిక సిద్ధాంతం 1803 లో అతని ప్రతిపాదనకు తెలియ జేసింది. ప్రయోగాత్మకంగా, అనుభవ పూర్వక పద్ధతిలో ఫలితాలను పరీక్షించడం ద్వారా డాల్టన్ తన నిర్ధారణలకు చేరుకున్నందున, ఇది అణువు యొక్క మొదటి నిజమైన శాస్త్రీయ సిద్ధాంతాన్ని గుర్తించ బడింది. శాస్త్రవేత్తగా తన ప్రారంభ కెరీర్‌లో, డాల్టన్ రంగు అంధత్వాన్ని కూడా పరిశోధించాడు .ఈ విషయం అతనికి ప్రత్యక్ష అనుభవం ద్వారా సుపరిచితం. పుట్టినప్పటి నుండి ఈ పరిస్థితి అతని మరియు అతని సోదరుడిని ప్రభావితం చేసింది కాబట్టి, అది తప్పనిసరిగా వంశపారంపర్యంగా ఉండాలని డాల్టన్ సిద్ధాంతం చేశాడు. అతను తన సొంత కంటి కణజాలం యొక్క జన్యు విశ్లేషణలో ఆకుపచ్చ రంగును గ్రహించడం కోసం ఫోటోరిసెప్టర్‌ను కోల్పోతున్నట్లు వెల్లడించి నప్పుడు తన సిద్ధాంతాన్ని నిజమని నిరూపించాడు. ఎరుపు – ఆకుపచ్చ రంగు అంధత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా, ఈ పరిస్థితిని ఇప్పటికీ "డాల్టోనిజం" అని పిలుస్తారు. డాల్టన్ నిరాడంబరమైన ఉనికిని కొనసాగించాడు. అనేక గౌరవాలను అందు కున్నాడు. డాల్టన్ 1844 లో మరణించే వరకు విస్తృత విషయాలపై తన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించాడు. అతను మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీలో క్రియాశీల సభ్యుడిగా,1822 నుండి, రాయల్ సొసైటీలో ఫెలోగా ఉన్నాడు. మాంచెస్టర్‌లో అతని అంత్యక్రియల ఊరేగింపులో 40,000 మందికి పైగా ప్రజలు ఊరేగారంటే ప్రజలకు ఆయనపై గల అభిమానం స్పష్టం అవుతుంది..

# చిరస్మరణీయులు శివారెడ్డి



రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డులకు ఎక్కిన అసమాన కంటి శస్త్ర చికిత్స నిపుణుడు శివారెడ్డి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, భారత రాష్ట్రపతి లి గౌరవ నేత్ర చికిత్సకులుగా పని చేసిన డాక్టర్ పెరుగు శివారెడ్డి (సెప్టెంబర్ 12, 1920 – సెప్టెంబర్ 6, 2005) ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు. పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రి పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి – దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది). ఆయన 1946లో మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టా పొంది 1952లో నేత్ర వైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాను స్వీకరించారు. ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949–53) ఆంధ్ర మెడికల్ కాలేజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖ పట్టణంలో ఆప్తాల్మోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953–56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 – 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1961–75 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978–81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975–78) వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితు లయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్–యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండె పోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు. అమెరికా అకాడమీ ఆఫ్ ఆప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడాలని కోరి ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు. డాక్టర్ శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుగాబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుగాబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాలజీ ఉపాధ్యక్షులుగాబీ స్థాపక సభ్యులుగాబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ గౌరవ సభ్యులుగాబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్సన్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ గౌరవ సభ్యులుగాబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ మొదలగు పదవులను నిర్వహించారు. మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు. దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడే వారున్నారని, ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా కంటి క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. 500 క్యాంపులు, దాదాపు మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. మొబైల్ సర్వీస్ కూడా ఆర్గనైజ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత కూడా రెండు శతాబ్దాల పాటు క్యాంపులు నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోకూడా క్యాంపులు నిర్వహించి, తద్వారా చికిత్సతో పాటు మందులు కూడా యిచ్చేవారు. ఫుడ్ కూడా పెట్టేవారు. అద్దాలు కూడా యిచ్చేవారు. స్వంత డబ్బు కూడా వ్యయ పరిచేవారు. దేశంలో అత్యున్నత హోదాలలో ఉన్న చాలామందికి చికిత్స చేసి, "విజన్" కల్పించారు. రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డుల కెక్కారు. భారత ప్రభుత్వం నుండి 1971లో పద్మశ్రీ, 1977లో పద్మభూషణ్ పురస్కారాలను పొందారు. ఈయన విశాఖపట్నం, వరంగల్, కర్నూలులలో ప్రాంతీయ నేత్ర వైద్యశాలల యేర్పాటుకు చాల కృషి చేశారు. 1990లో కర్నూలులో స్థాపించబడిన ప్రభుత్వ నేత్ర వైద్యశాల ఆయన పేరున స్థాపింప బడింది. ప్రఖ్యాత తెలుగు హీరో మెగాస్టార్ చిరంజీవి తన పేరున స్థాపించిన చిరంజీవి నేత్ర వైద్యశాల కొరకు శివారెడ్డి గారి సలహాలను కోరి, ఆయన సూచనలను పాటించారు. కంటి చికిత్సలతో పాటు సోషల్ యాక్టివిటీస్ కూడా అనేకం చేశారు. గ్రంథ రచనలు చేశారు. దేశ, విదేశీ ప్రత్రికల్లో సైంటిఫిక్ ఆర్టికల్స్ అనేకం రాసారు. 1985 నుంచి భారతీయ విద్యాభవన్ కు ఛైర్మన్ గా యున్నారు. సిబిఐటి బోర్డులో ఉన్నత పదవులను అలంక రించారు. అళాసాగర్ సాంస్కృతిక సంస్థకు అధ్యక్షులుగా కొంతకాలం ఉన్నారు. ఈ విధంగా పలు సోషల్ ఏక్టివిటీస్ లో ఉండేవారు. దేశంలోనే పేరెన్నిక గన్న సరోజినీ దేవి కంటి హాస్పటల్ కీర్తి ప్రతిష్ఠలను ఈయన సారథ్య నైపుణ్యం, మార్గదర్శకత్వాలే ప్రధాన కారణాలు. కార్నియల్ గ్రాఫ్టింగ్ రంగంలో ప్రత్యేకంగా ఘనకీర్తి నార్జించటనికి గల కారణం కూడా ఈయన ప్రతిభే. అంతర్జాతీయ మెడిసన్ జర్నల్స్ లో దాదాపు 30 పరిశోధనా పత్రాలను వెలువ రించారు. 1973 లో జర్మనీ దేశంలోని మ్యూనిచ్ లో జరిగిన ఇంటర్నేసహ్నల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఆఫ్తాల్మోలజీలో ఈయన కనుగొన్న చాలా అరుదైన క్రిమికి (అకసేరుక జీవి) సంబంధించిన సమాచారం అందించారు. తర్వాతి కాలంలో దానికి ఈయన పేరు మీదనే %+శీతీఎఱు =వఎఎఎ% అని నామకరణం చేశారు. డాక్టర్ శివారెడ్డికి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవాలు, అవార్డులు అందాయి. 1970 లో పద్మశ్రీబీ 1977 లో పద్మభూషణ్‌బీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే డి.ఎస్.సి. (1980) బీ 1981 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి గెస్ట్ ఆఫ్ హానర్‌బీ 1981 లో డాక్టర్ బి.సి.రాయ్ నేషనల్ అవార్డుబీ లక్ష కాటరేక్ట్ ఆపరేషన్లు పూర్తిచేసిన సందర్భంగా దేశ ప్రధానిచే మెమెంటో బహూకరణబీ 1985 లో ఆసియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి జీన్ రిజాల్ మెడల్ (ఆసియా – పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్ మొకజీ వారిచే) ఆడెన్ వాలా ఓరేషన్ గోల్డ్ మెడల్ మొదలగునవి. ఈయన 2005 ఆగస్టులో పార్కిన్సన్స్ వ్యాధికి గురై, సెప్టెంబరు 6న గుండెపోటుతో మరణించారు. 85 ఏళ్లు జీవించి, స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టర్ శివారెడ్డి తెలుగు వారికి గర్వకారకులు, చిరస్మరణీయులు.

# కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి. ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. 2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని



వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్పడింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్‌సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది. ఈ బలమైన ఆర్థిక నేపథ్యంలో భారత్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. అదే సమయంలో, చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది. గల్వాన్ ఘటన తర్వాత నీటిలో కరిగే ఎరువుల తయారీ టెక్నాలజీని అభివృద్ధి చేసుకోవడం ద్వారా చైనా నుంచి ఎరువుల దిగుమతులను గణనీయంగా తగ్గించింది. భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరుచుకుం టున్నప్పటికీ, పూర్తిగా నమ్మడం లేదు. 1962 యుద్ధం, నెహ్రూ హయాంలో చైనా దురాక్రమణలు, టిబెట్ విషయంలో అనుమానాలు వంటి గత అనుభవాల నేపథ్యంలో భారత్ అతి జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపాదించిన ఎనిమిది సూత్రాలు సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడటం, ఎల్ఏసీని గౌరవించడం, శాంతి కొనసాగించడం చైనాతో సంబంధాలను నిర్వహించడంలో భారత్ యొక్క వ్యూహాత్మక దృష్టిని చూపిస్తున్నాయి. అదే సమయంలో, భారత్ అమెరికా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య, రాజకీయ సంబంధాలను బలోపేతం చేస్తోంది. జపాన్‌తో 10 బిలియన్ డాలర్ల వాణిజ్య ఒప్పందం, బుల్లెట్ రైలు చర్చలు, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య ఒప్పందాలు భారత్ యొక్క బహుముఖ విధానాన్ని సూచిస్తున్నాయి. ఈ వ్యూహం ద్వారా భారత్ చైనాకు దగ్గరవుతూనే, దాని ఆధిపత్యానికి లొంగకుండా, అమెరికా ఒత్తిడిని తట్టుకునే సమతూక విధానాన్ని అవలంబిస్తోంది.

# భారత్‌కు దూరమయ్యాం!

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే అర్థంలో మాట్లాడిన ఆయన.. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

"భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు.

**సుంకాలతో.. అమెరికాకు నెలలో రూ.2.73లక్షల కోట్ల ఆదాయం!**

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఈసారి ఆ ముగ్గురి ఫోటో.. ట్రంప్‌లో వణుకు మొదలైంది..! డొనాల్డ్ ట్రంప్.. నిన్న, మొన్నటి వరకూ ప్రపంచ దేశాలకు నిద్ర లేకుండా చేశారు. సుంకాల విధింపుతో పలు దేశాలకు నిద్ర లేకుండా చేసిన ట్రంప్‌కు ఇప్పుడు నిద్ర కరువైనట్లుంది. చైనా వేదికగా జరిగిన షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సదస్సు తర్వాత ట్రంప్ నోటి మాటలు కచ్చితంగా రావడం లేదు.. వెన్నులో వణుకు పుట్టిన మనిషి ఎలా బాధ పడతాడో అలా వ్యవహరిస్తున్నారు ట్రంప్. చైనా, భారత్,



రష్యాల మైత్రిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమన్నారంటే.. ఆ మూడు దేశాల మైత్రి చాలా కాలం కొనసాగవచ్చు అంటూనే, తాము భారత్, రష్యాలను కోల్పోయామన్నారు. అదే సమయంలో కుట్ర పూరిత చైనాతో భారత్, రష్యాలు జట్టు కట్టడం విచారకమరన్నారు. తమతో దాదాపు ఆ రెండు దేశాల సత్సంబంధాలు తెగిపోయినట్లేనని మరొకవైపు విచారం వ్యక్తం చేశారు.

చైనా వేదికగా జరిగిన షాంఘై సదస్సు, ఆ దేశం నిర్వహించిన అతిపెద్ద.. శక్తివంతమైన సైనిక పరేడ్‌పైనే ట్రంప్ ప్రధానంగా దృష్టి సారించారు. చైనా సైనిక పరేడ్‌కు పుతిన్‌తో పాటు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ హాజరు కావడం కూడా ట్రంప్ నోటిలో ఎలక్కాయ పడ్డట్లు అయ్యింది. నోటి మాట రాక, తన సోషల్ మీడియా సైట్ 'ట్రూత్' వేదికగా వరుస పోస్టులు పెడుతున్నారు ట్రంప్. ముందుగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ ఫోటోలు పెట్టి.. తన అసహనం వ్యక్తం చేసిన ట్రంప్.. మళ్లీ గంటల వ్యవధిలోనే చైనా అధ్యక్షుడు, భారత్ ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షులతో ఉన్న ఫోటోలను తన సోషల్ మీడియా సైట్‌లో పెట్టి మూడు దేశాల మైత్రిపై స్పందించారు. ఆ మూడు దేశాల మైత్రి చాలా కాలం కొనసాగుతుందంటూనే ఎక్కడో తెలియని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక భారత్, రష్యాలు తమతో లేవనే బాధను కక్కలేక మింగలేక అన్న చందంగా పంచుకున్నారు.

**ట్రంప్‌పై వ్యతిరేక స్వరం**

ఇక అమెరికాలో ట్రంప్‌పై వ్యతిరేక స్వరం ఎక్కువైంది. ట్రంప్ వ్యతిరేక వర్గం ప్రత్యేకంగా ఆయన చర్యలను తప్పుబడుతోంది. చైనాతో భారత్, రష్యాలు జట్టు కట్టడం కచ్చితంగా ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకు పుట్టిస్తుందంటూ ఆ దేశ రాజకీయ విశ్లేషకుడు వేన్ జోన్స్ అభిప్రాయపడ్డారు. చైనాలో జరిగిన షాంఘై సదస్సు మూడు దేశాల(చైనా, రష్యా, భారత్)ల మధ్య జరిగిన చారిత్రాత్మక సదస్సుగా అభివర్ణించారు. 'ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే ఆ మూడు దేశాలు భారీ ఒప్పందాల దిశగా అడుగులు వేశాయి. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ కలిసి దిగిన ఫోటోలే అందుకు నిదర్శనం. ఇక్కడ ఇరాన్, నార్త్ కొరియాలు కూడా కలిశాయి. ఇది ప్రతీ అమెరికన్‌కు వెన్నులో వణుకుపుట్టించే అంశం' అంటూ ట్రంప్ పరిపాలనపై పరోక్షంగా సెటైర్లు వేశారు వేన్ జోన్స్

**ట్రంప్‌లో అది పశ్చాత్తాపమేనా?**

ఈసారి జరిగిన షాంఘై సదస్సు ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకే పుట్టించేది అన్న వేన్ జోన్స్ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ ట్రంప్ పదే పదే పోస్టులు పెట్టడం ఇప్పుడు ఆయనకు వెన్నులో వణుకు మొదలైందనడానికి సంకేతంగా చెప్పొచ్చు. అటు భారత్‌పై కాలు దువ్వి, ఇటు రష్యాపై కూడా నువ్వెంత అన్నట్లుగా వ్యవహరించిన ట్రంప్.. ఇప్పుడు తాను చేసిన తప్పుకు కాస్త పశ్చాత్తాపడుతున్నట్లే ఉన్నారు. తాము లేకపోతే ప్రపంచమే లేదు అన్నట్లు వ్యవహరించిన ట్రంప్‌కు చైనా, భారత్, రష్యాలు గట్టి షాక్ ఇవ్వడంతో ' వాట్ నెక్ట్స్' అనే ఆలోచనలో పడ్డారాయన.


# వందే భారత్ స్లీపర్ వర్షన్ వచ్చేస్తోంది

భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే. ప్రపంచ స్థాయి అత్యాధునిక సౌకర్యాలతో స్లీపర్ రైళ్లను తీసుకువస్తున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు నగరాల మధ్య ఈ రైలు ట్రయల్స్ నిర్వహించింది.

ఈ నేపథ్యంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది. ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించారు. దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బీహార్ నుంచి ప్రారంభించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును ఢిల్లీ-పాట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందని సదరు వర్గాలు పేర్కొన్నాయి.

**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లుంటాయి. ఇందులో 11 థర్డ్ ఏసీ టైర్ కోచ్‌లుంటాయి. నాలుగు సెకండ్ ఏసీ టైర్



కోచ్‌లు, ఒకటి ఫస్ట్ ఏసీ కోచ్ ఉంటుంది. ఫస్ట్ ఏసీ కోచ్‌లో 24 బెర్తుంటాయి. ఇక సెకండ్ ఏసీ కోచ్‌లో 48 సీట్లు ఉంటాయి. థర్డ్ ఏసీ కోచ్‌లోని ఐదింటిలో 67 బెర్తులు, మరో నాలుగింట్లో 55 బెర్తుల చొప్పున ఉంటాయి. రైలు సహాయక సిబ్బంది కోసం సైతం 38 ప్రత్యేక బెర్తులంటాయి. దృష్టిలోపం ఉన్న ప్రయాణికులకు సహాయం అందించేందుకు బ్రెయిలీ నావిగేషన్ సైతం అమర్చారు. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది.

రైలు ప్రత్యేకతలు..

వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హొటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. ఈ రైళ్లు ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు తదితర అధునాతన ఫీచర్స్‌ను సైతం రైల్వేశాఖ జోడించింది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది.

## అవి తప్పుదారి పట్టించేవి..



**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో ఇటీవల భారత్‌పై నోరుపారేసుకున్న విషయం తెలిసిందే. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత్ స్పందించింది. వీటిని తీవ్రంగా ఖండించింది. నవారో వ్యాఖ్యలపై దేశ విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అవి సరైనవి కావని.. తప్పుదారి పట్టించేవని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత్, అమెరికాల మధ్య సంబంధాలు ఎంతో కీలకమని ఈ సందర్భంగా జైస్వాల్ పేర్కొన్నారు. "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి" అని వెల్లడించారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని.. అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

"రష్యాకు భారత్ లాండ్రోమ్యాట్‌లా పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి" అని ఇటీవల నవారో వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాస్కో, బీజింగ్‌తో భారత్ సంబంధాలు ప్రపంచ స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయంటూ నవారో ఆందోళన వ్యక్తంచేశారు. "అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు" అని వ్యాఖ్యానించారు.

## మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

**ఢిల్లీ:** మోదీ సర్కార్ 15 ఏళ్ల ప్రణాళికను ఆవిష్కరించింది. సైనిక దళాల ఆధునికీకరణకు భారత రక్షణ మంత్రిత్వ శాఖ మెగా డిఫెన్స్ ప్లాన్ రూపొందించింది. న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం చేసింది. నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. దీని ద్వారా భారత సాయుధ దళాలను బిలియన్ల డాలర్ల పెట్టుబడితో అత్యాధునిక సాంకేతికతతో ఆధునీకరించనున్నారు. ఈ రోడ్ మ్యాప్ ప్రకారం, భారత్ తన ఆయుధాగారంలోకి అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, నెక్ట్స్ జనరేషన్ యుద్ధ ట్యాంకులు, హైపర్‌సోనిక్ క్షిపణులు, స్టెల్త్ బాంబర్ డ్రోన్లు, %ూ×%- ఆధారిత ఆయుధాలు, అంతరిక్ష ఆధారిత యుద్ధ సాంకేతికతను చేర్చనుంది. భారత సైన్యం.. టి-72 యుద్ధ ట్యాంకులకు బదులుగా దాదాపు 1,800 అత్యాధునిక ట్యాంకులను, పర్వత ప్రాంత యుద్ధం కోసం 400 తేలికపాటి ట్యాంకులను, 50,000 ట్యాంకులకు అమర్చే యాంటీ-ట్యాంక్ గైడెడ్ క్షిపణులను, 700 రోబోటిక్ కౌంటర్-%×జుణ% వ్యవస్థలను చేర్చుకోనుంది. నౌకా దళం ఒక కొత్త విమాన వాహక నౌక, 10 అధునాతన యుద్ధ నౌకలు, 7 ఆధునిక కార్వెట్‌లు, 4 ల్యాండింగ్ డాక్ ప్లాట్‌ఫారమ్‌లను పొందనుంది. యుద్ధ నౌకల కోసం అణు చోదక వ్యవస్థ, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్‌లకు కూడా ఆమోదం లభించింది.

## ఫేస్‌బుక్‌లో జుకర్ బర్గ్ బ్యాన్.. కేసేసిన జుకర్ బర్గ్




**వాషింగ్టన్:** ఫేస్‌బుక్‌లో తనని బ్యాన్‌చేయడంపై జుకర్ బర్గ్ కోర్టులో కేసు వేశాడు. ఈ కేసు ఇప్పటిది కాదు.. గత ఎనిమిదేళ్లుగా కోర్టులో నలుగుతూనే ఉంది. ఇంతకీ.. ఫేస్‌బుక్ తనని బ్యాన్ చేయడంపై జుకర్ బర్గ్ కేసు ఎందుకు పెట్టారని అనుకుంటున్నారా? అమెరికాలో 38వ అతిపెద్ద రాష్ట్రం ఇండియానా. ఇప్పుడీ రాష్ట్రానికి చెందిన మార్క్ స్టీవెన్ జుకర్‌బర్గ్ అనే న్యాయవాది.. మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్‌పై న్యాయపోరాటం చేస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా మెటా(గతంలో ఫేస్‌బుక్) తన అకౌంట్‌ను బ్యాన్ చేసిందని, ఫలితంగా భారీ మొత్తంలో నష్టపోయినట్లు కోర్టులో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ న్యాయవాది పేరు మార్క్ జుకర్ బర్గ్. కానీ అతను మెటావర్స్ నిర్మించడంలో కాదు. దివాళా కేసుల్లో వాదిస్తుంటారు. 2017 నుండి తన న్యాయ సేవలను ప్రచారం చేసేందుకు ఫేస్‌బుక్ పేజీని ప్రారంభించారు. ఇందుకోసం 11వేల డాలర్ల కంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేశాడు. కానీ అతని పేజీని తరచూ ఫేస్‌బుక్ బ్లాక్ చేస్తూనే ఉంది. ఎందుకు అని ప్రశ్నిస్తే.. మీరు ఫేస్‌బుక్ అధినేత జుకర్‌బర్గ్‌ను అనుకరిస్తున్నారనే సమాధానం చెబుతోంది. తనను తానే నిరూపించుకోవడం అతనికి రోజువారీ తలనొప్పిగా మారింది. ఇదే విషయంపై స్థానిక టీవీ ఛానల్‌కు మాట్లాడుతూ, "బిలియనీర్ జుకర్‌బర్గ్ స్కూల్ పూర్తిచేసేలోపే నేను న్యాయవాదిగా పని చేస్తున్నాను' అని చెప్పారు. ఇది మీకు వ్యంగ్యంగా అనిపించవచ్చు. కానీ ఆర్థికంగా నష్టపోయేది నేనే కదా. డబ్బుపోయా, శనిపట్టుకుంది అన్న చందంగా ఫేస్‌బుక్ నా అకౌంట్‌ను బ్యాన్ చేయడంతో బిజినెస్‌ను కోల్పోయాను. అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించి అందులో తన సర్వీసులు అందిద్దామంటే ఆఫ్‌లైన్‌లో క్లయింట్స్‌కాల్స్ చేస్తే ప్రాంక్ కాల్ అనుకుని కట్ చేస్తున్నారని కోర్టులో వాపోతున్నారు. 'నేను మార్క్ స్టీవెన్, అతను మార్క్ ఎలియట్. ఇది సరదాగా చెప్పడం లేదు. మెటా నిర్ణయం వల్ల నేను వేలాది డాలర్లు నష్టపోవడం నాకు కోపం తెప్పించింది. 40 ఏళ్లుగా న్యాయవృత్తిలో ఉన్నా. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ ఎలియట్ జుకర్‌బర్గ్ చిన్నపిల్లవాడిగా ఉన్నప్పటి నుంచే నేను ఈ వృత్తిలో ఉన్నా. నన్ను మెటాలో బ్యాన్ చేయడం తగదు అని అన్నారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడికి ఓ ఆఫర్ కూడా ఇచ్చాడు. ఈ గ్రహం మీద అత్యంత ధనవంతులలో ఒకరైన జుకర్‌బర్గ్ తనని క్షమించమని కోరవచ్చు. లేదంటే అతని పడవలో గడిపేందుకు నాకు ఓ వారం రోజుల పాటు అనుమతిస్తే.. కోర్టులు, కేసులు అవసరం ఉండదని చెప్పాడు. మార్క్ స్టీవెన్ దావా వేయడంపై మెటా స్పందించింది. జుకర్‌బర్గ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ సమస్య మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం'అని పేర్కొంది.

# విద్యాశాఖలో నూతన సంస్కరణలు

-మొదటిపేజీ తరువాయి

కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు.

**ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర..**

తెలంగాణ ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదం చేర్చింది టీచర్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులది ముఖ్యమైన పాత్ర అని చెప్పుకొచ్చారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యమైనదని తెలిపారు. విద్యాశాఖలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అందుకే విద్యాశాఖను తానే పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. టీచర్లను చిన్నచూపు చూసే ఆలోచన తమకు లేదన్నారు. తరచూ టీచర్ల సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు గుర్తు చేశారు.

**గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని తెలిపారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేయలేదని విమర్శించారు. గత పదేళ్లు విద్యను వ్యాపారంగా మార్చి సొమ్ముచేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. గతంలో గురుపూజోత్సవానికి సీఎం వచ్చారా..? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని ఎందుకు నిర్వహించలేదని నిలదీశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. "ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్



టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు.

"చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..**

ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది చదువుతున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 37 లక్షల మంది చదువుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 3 లక్షల మంది విద్యార్థులు.. ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి చేరారని హర్షం వ్యక్తం చేశారు. టీచర్లకు జీతాలు ఇవ్వడమే కాదు.. సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. %జూ=% ఫండ్స్ నుంచి స్కూల్స్‌కు అదనంగా రూ.130 కోట్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే నొక్కిచెప్పారు. స్కూళ్లలో పిల్లలతో కలిసి టీచర్లు కూడా మధ్యాహ్న భోజనం చేయాలని ఆయన సూచించారు.

**రెండోసారి, మూడోసారి సీఎం అవుతా..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓయూకు వీసీని కూడా నియమించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక సోషల్ జస్టిస్ విత్ మెరిట్‌తో వీసీని నియమించామని వివరించారు. విద్య, పేద పిల్లల పట్ల టీచర్లు బాధ్యతగా ఉండాలని సూచించారు. విద్యలో ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కోసం కమిటీ వేసినట్లు చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రెండోసారి, మూడోసారి సీఎం అవుతా అని.. చెప్పుకొచ్చారు. ఫామ్‌హౌస్‌లో ఉండను.. కష్టపడతా, మీరు కష్టపడి పనిచేయాలని ఉద్ఘాటించారు.

**ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను..**

పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని టీచర్లు గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలిసోతెలీకో కొంతమంది పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాలకు డ్రగ్స్ చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. తప్పుదోవ పడుతున్న పిల్లలను దారిమళ్లించాలని టీచర్లకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను అని నొక్కిచెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో ఎక్కడ గంజాయి మొక్క మొలిచినా.. వాళ్ల సంగతి తేల్చేందుకే ఈగల్ ఫోర్స్ పనిచేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# పాలకులే నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టుకోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు.తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు కట్టు ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటును అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ప్రతీ ఉదయం విద్యుత్‌పై సమీక్ష చేసి, పవర్ కొనుగోలు టైమ్స్‌ని చూసేవారు. తర్వాత మిషన్ భగీరథ ప్రోగ్రెస్ చూసేవారు. అంకితభావంతో పనిచేసేవారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.మిషన్ భగీరథను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని చేపట్టింది. పదేండ్లయినా కూడా భారతదేశంలో 'హర్ ఘర్ జల్' పూర్తికాలేదు. కానీ తెలంగాణలో మూడేండ్లలోనే మిషన్ భగీరథను పూర్తి చేసుకున్నాం. ఉమ్మడి పాలనలో ఊర్లలోని చెరువులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. చెరువుల్లో నీళ్లు బాగుంటే భూగర్భ జలాలు పెరుగుతాయి. వ్యవసాయానికి సాగునీరు, తాగునీరు అందుతాయి. మిషన్ కాకతీయ ద్వారా మూడేండ్లలో దాదాపు 30 వేల చెరువులను పునరుద్ధరించాం. ఈ కార్యక్రమం మొత్తం దేశం దృష్టినే ఆకర్షించింది. దీనిని ఆదర్శం తీసుకుని అమృత సరోవర్ కార్యక్రమాన్ని చేపట్టిన కేంద్రం.. అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి అధికారులను పంపించింది. రైతుల కోసం దేశంలోనే నేరుగా నగదు బదిలీ చేసిన ఒకే ఒక కార్యక్రమం రైతుబంధు.

**తెలంగాణ దేశానికి ఆదర్శం..**

వాచ్‌మెన్ జాబ్ చేసినా పిల్లని ఇస్తారు. కానీ రైతు అని అంటే పిల్లని ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. వ్యవసాయం అంటే చిన్నచూపు అయింది. అలాంటి పరిస్థితుల నుంచి కేసీఆర్ రైతుబంధు అని ఒక కార్యక్రమం చేపట్టి.. ప్రతి ఏడాది రూ.10 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు అందించారు. సాగునీటిని అందించాం. తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారింది. 2014కి ముందు ఎక్కడ చూసినా ఎకరాకు రూ.2, రూ.3 లక్షలకు మించి ఉండేది కాదు. ఇప్పుడు తెలంగాణలో రూ.30 నుంచి 50 లక్షలకు తక్కువ లేదు. ఈ కార్యక్రమాన్ని కాపీ కొట్టిన కేంద్ర ప్రభుత్వం 'పీఎం కిసాన్' అని చేపట్టింది. విద్యుత్ వినియోగం అయినా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అయినా, ఏ కార్యక్రమమైనా తెలంగాణ దేశానికి ఆదర్శం.రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 7.7 శాతం గ్రీన్ కవర్‌ని పెంచి ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. గ్రీన్ కవర్ పెంచడం ద్వారా ఓట్లు రావు. సాధారణంగా రాజకీయ నాయకులు పచ్చదనంపై దృష్టి సాధించరు. కానీ భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని అందించిన ఏకైక నాయకుడు కేసీఆర్. అదేవిధంగా ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దారు. ఎన్నికల ముందు ఒకాయన కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇచ్చిండు, నేను 48 గంటలు కరెంటు ఇస్తా అని చెప్పిండు. కేసీఆర్ కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష ఇస్తున్నారు కదా, మేము తులం బంగారంతో పాటు రూ.లక్ష ఇస్తామన్నారు.ఒకరోజు నా దగ్గరికి పంచాయతీ సెక్రటరీలు వచ్చారు.. మాకు చాలా ఇబ్బందులు, కష్టాలు ఉన్నాయి. గ్రామపంచాయతీలో డబ్బులు రాక అప్పుల పాలయ్యాం. ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా లేదు అని చెప్పారు. మీకు పంచాయతీ సెక్రెటరీలుగా ఉద్యోగాలు ఎవరిచ్చారు అని అడిగితే.. కేసీఆర్ ఇచ్చారని, ఒకేసారి 10 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. మరి ఎందుకు మమ్మల్ని ఓడించారు అని అడిగితే.. మీ విలువ మాకు ఎలా తెలుస్తది, తెలంగాణ వచ్చినంక మీరే నేరుగా ప్రభుత్వంలోకి వచ్చారు. వేరే వాళ్ళు ఇంకేమన్నా బాగా చేస్తారేమో అని అనుకున్నాం. కాబట్టి ఇప్పుడు మాకు తెలిసింది. పాలేవో నీళ్లేవో అని చెప్పారు. ఇతర ప్రభుత్వాలతో మిమ్మల్ని పోల్చే అవకాశం లేకుండా పొరపాటు చేశామని అన్నారు.

**తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే..ఆంధ్ర లో 10 ఎకరాలు..**

ఆంధ్రాలో ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేది అని అనేవారు. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రలో పది ఎకరాలు కొనవచ్చు. ఇప్పుడు రూ.10 లక్షలు తక్కువకు అమ్ముదామంటే ఎవరూ కొనేవాళ్లు లేకుండా పోయింది. తెలంగాణ ఓ గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి జరుగుతున్నదని కేసీఆర్ చెప్పేవారు. ఈరోజు పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది. కొన్ని సందర్భాల్లో మనం కూడా చిన్న చిన్న తప్పులు చేసినా వాటిని కూడా మేము సరి చేసుకుని అందుకు వెళ్తున్నాం. ఆరోగ్యంలో కూడా మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తూ దేశంలో మూడో స్థానంలో వచ్చాం. ఇప్పటికీ బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే ఈపాటికి నంబర్ వన్ అయ్యేవాళ్లం. ఇప్పుడున్న ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టం.తెలంగాణలో ఈరోజు అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. ఏ శాఖలో చూసినా అవినీతి పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాళేశ్వరం అంటే రూ.లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారు. గతేడాది, ఈ సంవత్సరం మంచి వర్షపాతం ఉండె. ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు వస్తాయి. కాళేశ్వరం మోటర్లను మిడ్ మానేరు నుంచి ఆపరేట్ చేస్తాం. 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు వస్తాయి. సాధారణ వర్షపాతం ఉన్న సంవత్సరంలో ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసుకుంటే అక్కడినుంచి నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఎక్కడ వర్షపాతం లేకున్నా మేడిగడ్డ వద్ద నీళ్లు ఉంటాయి. ఎంత క్రైసిస్ వచ్చినా అక్కడ నీళ్లు ఉంటాయి. 37 లక్షల ఎకరాలకు సాగునీరు, 60 శాతం తెలంగాణకు తాగునీరు పరిశ్రమలకు 60 టీఎంసీలు ఇవ్వొచ్చు. కాళేశ్వరంలో 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని రేవంత్ రెడ్డి అన్నాడు. రూ.7 వేల కోట్లతో టెండర్లు కూడా పిలిచారు. కాళేశ్వరం కూలిపోతే మల్లన్న సాగర్ నుంచి నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తావు రేవంత్ రెడ్డి?.గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశావు. దానికి ఆధారం కాళేశ్వరం, మల్లన్న సాగరే కదా. కాళేశ్వరం లేకున్నా రికార్డ్ పంట పండిందని ఉత్తంకుమార్ రెడ్డి అంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చాక ఒక చెరువు దగ్గర ఒక చెక్ డ్యాం కట్టారా?, ఒక ప్రాజెక్టు కట్టారా?, ఒక ఎకరానికి అయినా నీల్లు ఇచ్చారా అని ఆయనను అడిగా. మరి ఇంత పంట ఎలా సాధ్యమైందని ప్రశ్నించా. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి వల్ల ఇంత పంట పండింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభావం ఉంది. కేవలం మూడు బ్యారేజీల్లో.. ఒక్క బ్యారేజీలో మాత్రమే మూడు పిల్లర్లు కుంగాయి. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కోదండరాం.. అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు గురించి ప్రశ్న అడిగితే.. అవి బాగానే ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి జవాబు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టి, ఆ పార్టీ హయాంలోనే కూలిన కడెం, ఎల్లంపల్లి, పెద్దవాగు ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి?. మూడు నాలుగు వందల కోట్లలో మేడిగడ్డ రిపేర్ అయిపోతుంది. కానీ కాంగ్రెస్ మాత్రం లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేస్తున్నది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని' అన్నారు.

## రాజ్‌గోపాల్‌రెడ్డి విషయంలో కొంత కన్ఫ్యూజన్

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో బ్రేకులే కాదు సడెన్ బ్రేకులు కూడా ఉంటాయని అంటున్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. కాళేశ్వరం సీబీఐ విచారణ, కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలపై ఆయన శుక్రవారం మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడారు. సీబీఐతో కాకుండా రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే బద్నాం చేసేవారు. సీబీఐ కంటే మరో మార్గం కనిపించడం లేదు. ఆ దర్యాప్తు సంస్థలోనూ అనేక లొసుగులు ఉన్నాయి. కానీ కాళేశ్వరం విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాం అని అన్నారాయాన. అదే సమయంలో రాజ్‌గోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యవహారంపైనా స్పందించారు. "ఉన్నది ఉన్నట్టు మాట్లాడడం కోమటిరెడ్డి బ్రదర్స్ కి అలవాటు. కానీ, రాజ్‌గోపాల్‌రెడ్డి విషయంలో కొంత కొంత కన్ఫ్యూజన్ ఉంది" అని అన్నారు. నాగేందర్ రిజైన్ చేసి పోటీ చేస్తానని చెప్తున్నారు. నాగేందర్ సభ్యత్వం పోతుందని అనుకోవడం లేదు. మంత్రి పదవి ఇస్తామంటే వద్దని చెప్పాను. నాకు కులమంటే అభిమానమే కానీ కుల పిచ్చి లేదు. బీసీలు కొన్ని రోజులు కులాన్ని పక్కన పెట్టాలి. వచ్చే ఎన్నికల్లోనూ రేవంత్ నాయకత్వంలోనే ఎన్నికలకు వెళ్తాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అని మహేష్‌గౌడ్ అన్నారు.

## ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం..

-మొదటిపేజీ తరువాయి

సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 20 రోజులు.. రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. రేపు మరో 9039 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని పేర్కొన్నారు. %=ఖీజూ% మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుంచి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు.

దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రామగుండం %=ఖీజూ% ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రులను కోరినట్లు చెప్పారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## ఎట్లుండె... ఎట్లాయ్యె...


**హైదరాబాద్ :** శీర్షిక చదవగానే ఎక్కడో విన్నట్లు ఉంది కదా.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ స్లోగన్ 'ఎట్లుండె తెలంగాణ.. ఎట్లమారె తెలంగాణ'ను కాస్త మార్చాం. ఎందుకంటే ఇప్పుడు ఆ స్లోగన్ బీఆర్ఎస్‌కు సరిగ్గా సరిపోతుంది. పవర్ పాలిటిక్స్, ఆధిపత్యపోరు అంతర్గత కలహాలతో పార్టీ సతమతమవుతోంది. తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్న పార్టీ, ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో బలంగా ఉద్భవించి, దాదాపు ఒక దశాబ్దంపాటు అధికారంలో కొనసాగిన ఈ పార్టీ, ఇప్పుడు ఓటమి, నాయకుల బయటకు వెళ్లడం, కీలక నాయకుల దూరం వంటి సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. వీటికితోడు తాజాగా అంతర్గత కొట్లాటలు క్యాడర్‌లో అనేక అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి.బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ 2001లో కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం ఏర్పడింది. తెలంగాణ ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన ఈ పార్టీ, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ వ్యూహాత్మక నాయకత్వం, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత వంటి కుటుంబ సభ్యుల బలమైన మద్దతు, రాష్ట్ర ప్రజల ఆదరణతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలమైన శక్తిగా మార్చాయి. 2014, 2018 ఎన్నికల్లో వరుస విజయాలతో పార్టీ తన ఆధిపత్యాన్ని స్థిరపరిచింది. అయితే, ఈ విజయాల వెనుక కొన్ని సమస్యలు మొదలయ్యాయి. అధికారంలో ఉండగా, బీఆర్ఎస్‌పై వ్యతిరేకత పెరగడం, ఆరోపణలు, కొన్ని విధానాలపై విమర్శలు బలపడ్డాయి. ప్రజల అసంతృప్తి, ప్రతిపక్షాల బలోపేతం క్రమంగా బీఆర్ఎస్ బలాన్ని సన్నగిల్లేలా చేశాయి.2022లో కేసీఆర్ జాతీయ రాజకీయ ఆకాంక్షలతో టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ )గా మార్చారు. ఈ నిర్ణయం పార్టీ దృష్టిని తెలంగాణ రాజకీయాల నుంచి జాతీయ స్థాయికి మళ్లించినప్పటికీ, ఇది తెలంగాణలోని స్థానిక సమస్యల నుంచి దృష్టిని మరల్చిందనే విమర్శలు వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊహించని ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గులాబీ పార్టీ రాజకీయ ఆధిపత్యం క్షీణించింది.2023 ఎన్నికల ఓటమి తర్వాత, బీఆర్ఎస్‌లో అస్థిరత మరింత పెరిగింది. పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. ఇది పార్టీ బలాన్ని మరింత దెబ్బతీసింది. అంతేకాక, కేసీఆర్ కూతురు కవిత ఆధిపత్యం కోసం పార్టీ విధానాలను తప్పు పట్టడం అగ్గి రాజేసింది. చివరకు హరీశ్‌రావు, సంతోష్‌రావు టార్గెట్‌గా చేసిన ఆరోపణలు పార్టీ నుంచి సస్పెండ్ చేసే వరకు వెళ్లాయి. కవిత, ఒకప్పుడు పార్టీలో ముఖ్యమైన నాయకురాలిగా ఉండేది. ఇప్పుడు ఆమె దూరం కావడం, ఒకవైపు కుటుంబంలోని అంతర్గత సమస్యలను సూచిస్తుండగా, మరోవైపు పార్టీలో నాయకత్వ సంక్షోభాన్ని స్పష్టం చేస్తోంది. ఈ పరిణామాలు ఆఖ యొక్క భవిష్యత్తుపై ఆందోళనలను పెంచాయి. దీంతో క్యాడర్‌లో కూడా కలవరం మొదలయ్యాయి. అధిష్టానంపై అనేక అనుమానాలు, ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.

## సమాజంలో అధ్యాపకుల పాత్ర కీలకమైనది ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ :** సమాజంలో విద్యార్థులకు పాఠాలు నేర్పే అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో కంటోన్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు చెందిన అధ్యాపకులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులతో పాటు ప్రస్తుతం విధులలో ఉన్న ఉపాధ్యాయులకు, లెక్చరర్లకు వారి సేవలను గుర్తించి ప్రశంస పత్రంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ భావితరాలకు విద్యను అందించే ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టి అందరికీ సాంకేతికత పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. పాఠశాల పూర్తయిన అనంతరం బస్తీలలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించనునట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులుగా తాము చేస్తున్న సేవలను గుర్తించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ముున్ముందు మరిన్ని నూతన కార్యక్రమాలు తీసుకుంటామని అధ్యాపకులు తెలిపారు.

# కవిత ఒంటరి

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి చరిత్రలో మహిళా నాయకులు ఎప్పుడు కూడా ఇంత ఐక్యంగా లేరు. నా మీద సస్పెన్షన్ తర్వాత మహిళా నేతలు అందరూ కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సంతోషం. ఇదే నేను కోరుకుంటున్నది. అధ్యక్షుడికి.. కింది స్థాయి కార్యకర్తకు యాక్సిస్ ఉండాలని భావిస్తున్నాను. ఇప్పటికైనా మహిళా నేతలను గుర్తించారు" ఇవీ బుధవారం నాటి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు.. నిన్నటి విలేకరుల సమావేశంలో ఒంటరిగానే కవిత మాట్లాడారు. యాదృచ్ఛికంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాలను గులాబీ పార్టీ విజయవంతంగా చేపడుతోంది.గురువారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గతంలో జాగృతిలో పనిచేసిన వారంతా కవితకు వ్యతిరేకంగా మాట్లాడారు. మేడే రాజీవ్ సాగర్, రాజారామ్ యాదవ్, ప్రశాంత్ వంటి వారు తీవ్ర స్వరంతో కవితను విమర్శించారు. వీరంతా కూడా తెలంగాణ జాగృతిలో కీలకంగా పనిచేశారు. గడచిన 18 సంవత్సరాలుగా వీరంతా కూడా కవిత వెన్నంటే ఉన్నారు. ఎప్పుడైతే కవిత భారత రాష్ట్ర సమితిలో ఉన్న కీలక నాయకుల మీద ఆరోపణలు చేయడం.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా వీరంతా విలేకరుల సమావేశం ద్వారా అసలు విషయాలను బయటపెట్టారు.. తామంతా గులాబీ పార్టీలోనే ఉంటామని.. కెసిఆర్ తోనే కొనసాగుతామని.. కారు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. దీనికి తోడు కవిత చేసిన వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రస్తావించారు."ఇన్ని రోజులపాటు మేము మీతో పాటు ప్రయాణం చేశాం. ఎన్నడైనా మీరు మా గురించి అడిగారా.. మా గురించి పట్టించుకున్నారా.. మేము ఏం తిన్నాం.. ఎలా ఉన్నాం.. అని అడిగారా లేదు కదా.. అలాంటప్పుడు మిమ్మల్ని కల్వకుంట్ల తారకరామారావు ఎందుకు అడగాలి.. మీ గురించి ఎందుకు పట్టించుకోవాలని" జాగృతి నేతలు ప్రశ్నించారు.కవిత చేసిన వ్యాఖ్యలతో ఒక రకంగా భారత రాష్ట్ర సమితి రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్నది. సోషల్ మీడియాలో కాంగ్రెస్, బిజెపి నాయకులు గులాబీ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కవితకు సంఘీభావంగా మాట్లాడుతున్నారు. దీంతో గులాబీ పార్టీ పెద్దలు రంగంలోకి దిగి కవితకు అండగా ఉన్న వారందరినీ కూడా బయటకు పిలిపించి మాట్లాడించారు. ఆమెకు వ్యతిరేక స్వరం వినిపించేలా చేశారు. మొత్తంగా ఆమెను ఒంటరి చేసే ప్రయత్నాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఇటీవల జాగృతికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని కవిత ఎంపిక చేసిన క్రమంలో.. వీరందరికీ కూడా స్థానం లభించలేదు. బహుశా అందువల్లే కవిత మీద విమర్శలు చేస్తున్నారని జాగృతి నాయకులు అంటున్నారు.. కీలక నాయకులు కవితకు వ్యతిరేకంగా స్వరం వినిపించిన నేపథ్యంలో.. జాగృతి అధినాయకురాలు ఎలాంటి అడుగులు వేస్తారు.. గులాబీ పార్టీ పెద్దల కుట్రలను ఎలా తిప్పి కొడతారు.. అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది.



## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

డిప్రెషన్ అనేది ఒక తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్య. ఇందులో ఒక వ్యక్తి నిరంతరం నిరాశ, విచారం ప్రతికూల ఆలోచనలతో బాధపడతాడు. ఈ పరిస్థితి వ్యక్తి యొక్క ఆలోచనా విధానం, పని చేసే సామర్థ్యం, జీవితాన్ని ఆస్వాదించే ఆసక్తిని ప్రభావితం చేస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, మెదడులోని రసాయన మార్పులు, ఒత్తిడి, దీర్ఘకాలిక అనారోగ్యాలు, లేదా ఏదైనా పెద్ద నష్టం డిప్రెషన్‌కు ప్రధాన కారణాలు. ఆధునిక జీవనశైలి, పని ఒత్తిడి, సోషల్ మీడియాకు ఎక్కువగా అలవాటుపడటం కూడా దీనికి దారితీయవచ్చు. జన్యుపరమైన కారణాలు అంటే కుటుంబంలో ఎవరికైనా డిప్రెషన్ ఉంటే, ఆ ప్రమాదం మరింత పెరుగుతుంది. డిప్రెషన్‌లో అనేక రకాలు ఉన్నాయి. ముఖ్యమైన వాటిలో మేజర్ డిప్రెసివ్ డిజార్డర్, ఇందులో వ్యక్తి దీర్ఘకాలం పాటు తీవ్రమైన నిరాశను అనుభవిస్తాడు. నిరంతర డిప్రెసివ్ డిజార్డర్లో లక్షణాలు తేలికపాటివిగా ఉన్నా, చాలా కాలం పాటు ఉంటాయి. ప్రసవం తర్వాత మహిళల్లో వచ్చే ప్రసవానంతర డిప్రెషన్, వాతావరణం మారినప్పుడు వచ్చే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ కూడా ఉన్నాయి. మహిళలు, టీనేజర్లు, వృద్ధులకు డిప్రెషన్ వచ్చే ప్రమాదం ఎక్కువ. అలాగే మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు. మద్యపానం లేదా మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి కూడా డిప్రెషన్ వచ్చే అవకాశం ఉంటుంది.డిప్రెషన్ సాధారణంగా చిన్న లక్షణాలతో మొదలవుతుంది. వ్యక్తి నిరంతరం విచారంగా లేదా ఏకాంతంగా ఉండటం, నిద్ర సమస్యలు, చిరాకు, అలసట, ఏ పనిపైనా ఆసక్తి లేకపోవడం దీని ప్రారంభ సంకేతాలు. తినే అలవాట్లలో కూడా మార్పు వస్తుంది. కొందరు ఎక్కువగా తినడం మొదలుపెడితే, మరికొందరు ఆకలి లేదని అంటుంటారు. ఆత్మవిశ్వాసం తగ్గడం, ప్రతికూల ఆలోచనలు, తమను తాము పనికిరానివారిగా భావించడం కూడా దీని లక్షణాలే. ఈ లక్షణాలు చాలా కాలం పాటు కొనసాగి, వ్యక్తి యొక్క పని, సంబంధాలు, రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుంది. తీవ్రమైన డిప్రెషన్‌లో, ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. సకాలంలో వైద్య సలహా, కుటుంబ మద్దతు, కౌన్సెలింగ్‌తో దీనిని నియంత్రించవచ్చు.

## గుమ్మడి గింజలు తింటున్నారా?




నేటి బిజీ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలు ఒత్తిడి, నిద్ర లేకపోవడం, బలహీనమైన ఎముకలు. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో చిన్న మార్పులు చేస్తే ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూడవచ్చు. ఈ మార్పులలో ఒకటి గుమ్మడికాయ గింజల వినియోగం. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రం రెండూ దాని ప్రయోజనాలను వివరిస్తున్నాయి..గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు నిపుణులు. గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు. మెగ్నీషియం, జింక్, ఐరన్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. అయితే, ఇప్పటి వరకు ఈ గింజలను పచ్చిగా లేదంటే.. కొంచెం వేయించి తిని ఉంటారు. కానీ.. వీటిని రాత్రిపూట నానబెట్టి ఉదయాన్నే తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మెదడులోని 'సెరోటోనిన్', 'మెలటోనిన్' హార్మోన్ల స్థాయిలను పెంచుతుంది. ఇది మంచి నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.. దీని వినియోగం ఒత్తిడి లేదా నిద్రలేమితో బాధపడేవారికి చాలా ప్రయోజనకరం. రాత్రి పడుకునే ముందు నానబెట్టిన గుమ్మడికాయ గింజలను తింటే, నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఈ విత్తనాలలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన మెగ్నీషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల బలాన్ని పెంచుతుంది. ఇది ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారిస్తుంది. వయసు పెరిగే కొద్దీ ఎముకల బలహీనతతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఇది మహిళలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గుమ్మడి గింజల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అలాగే, ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జింక్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే గుమ్మడికాయ గింజలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. గాయాలను త్వరగా నయం చేయడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా చేస్తాయి. ఇది ముడతలు, అకాల వృద్ధాప్య సమస్యను తగ్గిస్తుంది. గుమ్మడి గింజలను రాత్రంతా నానబెట్టి తినడం మంచిది. దీని కోసం, 1 నుండి 2 టీస్పూన్ల విత్తనాలను నీటిలో నానబెట్టి, నిద్రపోయే ముందు తినండి.

## కిడ్నీ సమస్యలు రాకూడదంటే..!



ఆరోగ్యకరమైన ఆహారాల్లో కీర ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. అందుకే వైద్యులు కూడా దీన్ని క్రమం తప్పకుండా తినమని చెబుతారు. దీనిని సలాడ్, జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కీరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. డయాబెటిస్ ఉన్నవారు తరచుగా మూత్ర విసర్జనకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటారు. వీరు తరచుగా మూత్ర విసర్జన చేయడం వల్ల శరీరంలో నిర్జలీకరణం జరుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి కీర దోస క్రమం తప్పకుండా తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా కీర దోస తినే అలవాటు ఉన్నమారి ఆరోగ్యం పదిలంగా ఉంటుంది. ముఖ్యంగా మధ్యాహ్నం ఆహారం ముందు దానిని తీసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు. దోసకాయలో 95% నీరు ఉంటుంది. ఇది శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. కీర దోసలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రక్రియకు సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. రాత్రిపూట దోసకాయలు తినకపోవడానికి ప్రధాన కారణం దానిలోని శ్లేష్మం. మధ్యాహ్నం, సాయంత్రం తర్వాత శారీరక శ్రమ తగ్గుతుంది కాబట్టి, వీలైనంత వరకు మధ్యాహ్నం ముందు వాటిని తీసుకోవడం మంచిది. అంతేకాకుండా, రాత్రిపూట వీటిని తీసుకుంటే వాటిలోని ఫైబర్ కంటెంట్ జీర్ణం కావడం కష్టమవుతుంది. ఫలితంగా ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు పెరుగుతాయి. ఎక్కువగా నీరు తాగడం కుదరకపోతే కీర దోస తీసుకోవడం వల్ల శరీరంలో నీటి కొరతను అధిగమించడానికి సహాయపడుతుంది. ఇది చర్మ అలెర్జీలు, వడదెబ్బల నుండి ఉపశమనం అందిస్తుంది. ఈ సమస్యలు తలెత్తినప్పుడు కీర దోస తినడం చాలా మంచిది. అంతే కాదు ఇది మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీర దోస తినడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోయి శరీర వ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. కీర దోస రసం తాగడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.



## అరటి పండ్లు ఈ టైంలో తిన్నారంటే..

అరటిపండు చాలా మందికి ఇష్టమైన పండు. ఈ పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా మలబద్ధకం సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా అరటిపండు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటిపండ్లు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో పొటాషియం, విటమిన్ బి6, ఫైబర్, మెగ్నీషియం అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అరటిపండ్లను ఎక్కువగా తినడం డయాబెటిక్ రోగులకు అంత మంచిది కాదు. కానీ దాని ప్రభావం మీరు అరటిపండ్లు ఎప్పుడు, ఏ టైంలో తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎలాగంటే..? ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కి ముందు లేదా బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా అరటిపండు తినడం వల్ల ఉదయం ఆకలిని నియంత్రించవచ్చు. అరటిపండులో దాదాపు 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అరటిపండ్లలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ కడుపు అధిక సమయం పాటు నిండి ఉండేలా చేస్తుంది. అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ దీ6 కూడా అధికంగా ఉంటాయి. ఇవి శక్తి, జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వ్యాయామం చేసే ముందు త్వరగా శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. వీరికి అరటిపండ్లు సరైనవి. వాటిలోని కార్బోహైడ్రేట్లు కేవలం 15-30 నిమిషాల్లో జీర్ణమవుతాయి. త్వరగా శక్తిని పెంచుతాయి. అందుకే జిమ్‌కు వెళ్లేవారికి అరటిపండ్లు ఇష్టమైన పండు. వాటిలోని కార్బోహైడ్రేట్లు, పొటాషియం కండరాల పనితీరుకు సహాయపడతాయి. భోజనంతో పాటు అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోషిస్తుంది. పచ్చి అరటిపండ్లలోని రెసిస్టెంట్ స్టార్చ్ ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. కానీ అరటిపండ్లు మాత్రమే తింటే, రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరుగుతాయి. ముఖ్యంగా సున్నితంగా ఆరోగ్యం ఉన్నవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. కాబట్టి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో (పెరుగు లేదా గింజలు వంటివి) అరటిపండ్లు తినడం వల్ల శక్తి నెమ్మదిగా విడుదల అవుతుంది. నిద్ర పట్టడం లేదా? అరటిపండు దీనికి సమాధానం కావచ్చు. దీనిలోని మెగ్నీషియం, పొటాషియం కండరాలను సడలిస్తాయి. విటమిన్ దీ6 మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది నిద్రను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఖాళీ కడుపుతో బాగా పండిన అరటిపండు తినడం వల్ల అకస్మాత్తుగా శక్తి పెరుగుతుంది. ఆ తరువాత వేగంగా తగ్గుతుంది. దీనివల్ల శరీరం బలహీనంగా అనిపించవచ్చు. కొంతమందికి జీర్ణ సమస్యలు కూడా ఉండవచ్చు. కాబట్టి ఖాళీ కడుపుతో అరటిపండు తినడం కంటే దానితో పాటు కొంత ప్రోటీన్ తీసుకోవడం మంచిది. అరటిపండు నిస్సందేహంగా ఆరోగ్యకరమైన రోజువారీ చిరుతిండి. కానీ ఏ సమయంలో తీసుకుంటారు అనేది కూడా చాలా ముఖ్యం.

# అత్యంత వైభవంగా గణేష్ శోభాయాత్ర

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి సర్వసిద్ధమైయ్యింది. అత్యంత వైభవంగా ఈ ఏడాది గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించేందుకు ఇప్పటికే ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. నగర వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుండి ట్యాంక్ బండ్ వైపు భారీ గణేష్ విగ్రహాలు ర్యాలీగా రానున్న నేపథ్యంలో నగర వ్యాప్తంగా 6వ తేది ఉదయం 6గంటల నుండి 7వ తేది ఉదయం 10 గంటల వరకూ ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. భారీ గణనాథుల శోభాయాత్రకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పక్కా ప్రాక్కా ప్లాన్ తో ప్రధాన రహాదారుల మీదుగా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. బాలాపూర్ నుండి శోభాయాత్రగా బయలుదేరే బాలాపూర్ గణపతి విగ్రహం చార్మినా?ర్ , అబిడ్స్ ,లిబర్టీ , ట్యాంక్ బండ్ మీదుగా నక్సెల్స్ రోడ్ కు చేరుకుంటుంది. నక్సెల్స్ రోడ్ వద్ద హుస్సేన్ సాగర్ లో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేస్తారు. సికింద్రాబాద్ నుండి హుస్సేన్ సాగర్ వైపు తరలి వచ్చే గణేష్ విగ్రహాలు ప్యాట్నీ , ప్యారడైజ్ , రాణిగంజ్, కర్బలా మైదాన్ మీదుగా ట్యాంక్ బండ్ వద్దకు చేరుకుంటాయి. ఎల్బీనగర్ మీదుగా వచ్చే గణపతి విగ్రహాలు దిల్ షుక్ నగర్ , అంబర్ పేట్, నారాయణ గూడ, ఉప్పల్ మీదుగా వచ్చి లిబర్టీ వద్ద శోభాయాత్రలో కలసి అక్కడి నుండి నేరుగా హుస్సేన్ సాగర్ వద్దకు చేరుకుంటాయి. టోలీ చౌకీ , మెహదీపట్నం మీదుగా వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్డులో నిమజ్జనం పాయింట్ వద్దకు చేరుకుంటాయి. ఆసీఫ్ నగర్ నుండి వచ్చే విగ్రహాలు ఎంజే మార్కెట్ వద్ద శోభాయాత్రలో కలుస్తాయి.



హైదరాబాద్ గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్.. ట్రాఫిక్ మళ్లింపు, ఆర్టీసి బస్సులకు సైతం ఆంక్షలు

6వ తేది (శనివారం ) ఉదయం నుండి మరుసటి రోజు ఉదయం 10గంటల వరకూ ఇతర వాహనాలను నగరంలో ప్రధాన రహదారులపైకి అనుమతించరు.

సౌత్ జోన్ ఈస్ట్ పరిధిలో ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు.. కేశవగిరి, చంద్రాయాణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ

సౌత్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. ఆలియా బాద్, మదీనా, నయాపూర్ , ఎంజే మార్కెట్, దరుశ్శిఫా ఈస్ట్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. శివాజీ బ్రిడ్జి, పుత్లీబౌలీ, హిమాయత్ నగర్, వైఎంసిఏ సెంట్రల్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. లిబర్టీ, అబిడ్స్ , ఖైరతాబాద్ , ట్యాంక్ బండ్ , బుద్ధభవన్

నార్త్ జోన్ డైవర్షన్ పాయింట్లు.. పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ హుస్సేన్ సాగర్ వద్ద విగ్రహాల నిమజ్జనం కోసం భారీగా వాహనాలు ట్యాంక్ బండ్ వద్దకు రానున్న నేపథ్యంలో ప్రత్యేక పార్కింగ్ ప్రదేశా?లను కేటాయించారు. ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ గుడి, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శ నగర్ , బిఆర్ కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ ల వద్ద నిమజ్జనాకి? వచ్చే వాహనాల పార్కింక్ చేసుకోవచ్చు.నిమజ్జనం పూర్తి చేసుకున్న తరువాత భారీ వాహనాలు, లారీలు నగరంలోకి రాకుండా ,అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా వెళ్లేలా దారిమళ్లించనున్నారు. 6వ తేది ఉదయం 8గంటల నుండి 11వతేది ఉదయం 11గంటల వరకూ లారీలకు నగరంలోకి అనుమతి లేదు. నిమజ్జన నేపథ్యంలో ఆర్టీసి బస్సులకు సైతం ఆంక్షలు తప్పలేదు. రద్దీ ఎక్కువగా ఉన్న సమాయాల్లో ఆర్టీసి బస్సులను మెహదీపట్నం, కూకట్ పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్ షుక్ నగర్ , నారాయణగూడ వరకే పరిమితం చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చే ఆర్టీసీ బస్సులను చాధర్ ఘట్ వైపు దారిమళ్లించనున్నారు. ఈ జంక్షన్ల వైపు నో ఎంట్రీ.. ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, అబిడ్స్, లిబర్టీ, రాణిగంజ్ , తెలుగుతల్లి చౌరస్తా, ట్యాంక్ బండ్, నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా..

విమానాశ్రయం వెళ్లేవారు పివిఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ ఫ్లైఓవర్ లేదా అవుట్ రింగ్ రోడ్ మాత్రమే ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వెళ్లేవారు బేగంపేట్ , ప్యారడైజ్ రూట్ వాడుకోవాలి. ఇదిలా ఉంటే నిమజ్జనం కోసం ప్రత్యేకంగా 10 బేబి పాండ్లు, పోర్టబుల్ వాటర్ ట్యాంక్ లు 8, ఎక్స్ వేషన్ పాండ్లు 8 ఏర్పాటు చేశారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు : 040- 27852482 , 8712660600 , 9010203626

# 22 తర్వాత ఈ వస్తువులు కొంటే మంచిది

హైదరాబాద్ : అమెరికా 50 శాతం టారిఫ్ కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఊ కౌన్సిల్ బుధవారం దేశ పన్ను విధానంలో కొన్ని పెద్ద మార్పులు చేసింది. దీని ప్రకారం, 12 శాతం, 28 శాతం ఊ స్లాబ్‌లను తొలగించి, 5 శాతం, 18 శాతం కలిగిన రెండు స్లాబ్‌లను ఉంచారు. ఆరోగ్యానికి హాని కలిగించే వాటితో పాటు కొన్ని లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధిస్తామని ప్రకటించారు. కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తాయి. ఇప్పటివరకూ 12 శాతం లేదా 28 శాతం ఊ పడే వస్తువులలో చాలా వరకు ఇప్పుడు తక్కువ పన్ను స్లాబ్ కిందకు వస్తాయి. దాంతో అవి చౌకగా లభిస్తాయి. ఈ క్రమంలో ఏ వస్తువులను ఇప్పుడు కొనడం లాభదాయకం, సెప్టెంబర్ 22 వరకు ఏ వస్తువులను కొనుగోలు చేయకుండా చూడాలో ఇక్కడ తెలుసుకుందాం.

ఈ వస్తువులను కొనుగోలు చేయడానికి వేచి ఉండండి

ఎలక్ట్రానిక్ ఐటమ్స్

ఎయిర్ కండిషనర్లు, ఒఇఅ, ఒఅఆ టీవీలు వంటి 32 అంగుళాల కంటే పెద్ద టెలివిజన్లు, మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మెషీన్‌లపై ఊని 28 శాతం నుంచి 18 శాతానికి కేంద్రం తగ్గించింది. కనుక వీటిని సెప్టెంబర్ 22 తరువాత చౌకగా కొనవచ్చు.

వ్యవసాయ సంబంధిత వస్తువులు

ఎరువులపై ఇప్పుడు ఉన్న జీఎస్టీ 12-18 శాతం బదులుగా 5 శాతం పన్ను పడుతుంది. ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలపై కూడా ఊని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ట్రాక్టర్ల కొనుగోలుపై ఇప్పుడు 12 శాతం ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. బయో ఫర్టిలైజర్స్, సూక్ష్మ పోషకాలు, బిందు సేద్యం, స్ప్రింక్లర్లు, వ్యవసాయం, కోత నూర్పిడి కోసం ఉపయోగించే యంత్రాలపై ఊని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీనివల్ల ఈ వస్తువులను కొనేందుకు కొన్ని రోజులు వేచిచూస్తే ప్రయోజనం ఉంటుంది.




ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు

థర్మామీటర్లు, ఆరోగ్య బీమా పాలసీ, జీవిత బీమా పాలసీల ప్రీమియంపై ఊని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. మెడికల్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్లు, రియేజెంట్లు, గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్స్, కరెక్టివ్ కళ్లద్దాలపై 12 శాతం ఉన్న ఊని 5 శాతానికి మార్చారు.

ఎడ్యుకేషన్ సంబంధిత వస్తువులు

పెన్సిల్‌లు, షార్పనర్‌లు, మ్యాప్‌లు, చార్ట్‌లు, గ్లోబ్‌లు, క్రేయాన్‌లు, పాస్టెల్‌లు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, రబ్బరు వంటి ఎడ్యుకేషన్ సంబంధించిన వస్తువులపై జీఎస్టీ తొలగించారు. ఇంతకు ముందు వీటిపై 12 శాతం పన్ను విధించేవారు.

**చౌకగా ఆటోమొబైల్ ఉత్పత్తులు**

పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్ కార్లు, ఒఖఉ, అఔఉ కార్లు (1200 సీసీతో పాటు 400 ఎఎ కంటే ఎక్కువ సామర్థ్యం లేనివి) వాటిపై ఊని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 22 తరువాత నుంచి ఈ రేంజ్ కార్ల ధరలు దిగొస్తున్నాయి.

# మోదీజీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**జీఎస్టీ సంస్కరణల వల్ల పేద ప్రజలకు ఊరట..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్..**

**జగిత్యాల/పెగడపెల్లి :** వస్తుసేవల పన్నులో ప్రభుత్వం తీసుకు వచ్చిన సంస్కరణల వల్ల దేశం అభివృద్ధి చెందుతుందని పేద మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు చౌకధరలకే దొరుకుతా యని దీంతో బోలెడన్ని ప్రయోజనాలు చేకూరుతాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ అన్నారు. పెగడపెల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ రేట్లను తగ్గించడం వల్ల రాష్ట్రాల ఆదాయం కోల్పోతామని కొన్ని రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయని వారికి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలతో అవసరం లేదన్నట్లు ప్రభుత్వాలకు ఆదాయమే ధ్యేయంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జీఎస్టీ సవరణ వల్ల తెలంగాణ ప్రభుత్వం ఆరువేల కోట్లు నష్టపోతుందని ఇది సరైన పద్ధతి కాదని తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.గతంలో పెట్రోల్ పై ముప్పది రెండు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా పన్ను రూపంలో వసూలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అట్టి పన్నును రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు ఎందుకు



చేయలేదని ప్రశ్నించా రు.కేంద్ర ప్రభుత్వం చేసిన సరళీకృత పన్ను విధానం ద్వారా దేశీయ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని అమెరికా అగ్రరాజ్యం భారత్ పై పన్నుల రూపంలో ఎంత టారిఫ్ వేసిన భారతదేశానికి ఒరిగే నష్టం ఏమీ లేదని నరేంద్రమోడీ ప్రభుత్వం రుజువు చేస్తుందని అన్నారు.పండుగల వేల కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని రైతులకు,విద్యార్థులకు, మహిళలకు, పేద మధ్య తరగతి ప్రజలకు మోదీ పెద్ద గిఫ్ట్ ఇచ్చారని కొనియాడారు.ఒకే దేశం ఒకే ప్రజా,ఒకే దేశం ఒకే పన్ను,ఒకే దేశం ఒకే ఎలక్షన్,ఒకే దేశం ఒకే రేషన్,ఒకే దేశం ఒకే చట్టం లాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలతో పోటీ పడి అగ్రరాజ్యాల సరసన భారతదేశాన్ని నిలబెడుతు న్నారని అన్నారు. కాంగ్రెస్ హాయంలో భారతదేశాన్ని అమె రికా ముందు మోకరిల్లెలా చేసిందని కానీ నేడు నరేంద్రమోది నాయకత్వంలో అమెరికా కు వెన్నులో వణుకు పుట్టేలా చేస్తుందని అన్నారు. బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, ఉపాధ్యక్షులు వరద రాము, బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్, నాయకులు తడగొండ శ్రీనివాస్, కడారి జనార్ధన్, బల్కం కుమారస్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు..

## వికారాబాద్‌లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ, మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి మాట్లాడుతూ న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్లపై కీలక నిర్ణయం తీసుకున్నారని పేద , మధ్యతరగతి వారికి చాలా ఉపయోగ పడింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బస్వలింగం, మాజీ సర్పంచులు విజయ్ రాజ్ , బుచ్చిరెడ్డి , నాయకులు గోపాల్ , రఘుపతి, శ్రీశైలం, కె. సంతోష్ కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు

## హైదరాబాద్ పయనమయిన వియేవో అభ్యర్థులు

**వికారాబాద్ :** గ్రామా పాలన అధికారులకు నియామక పత్రాలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నారని, వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులను జెండా ఊపి జిల్లా అధనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రారంభించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ హిటేక్స్ , మాదాపూర్ నందు గ్రామా పాలన అధికారుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తున్న నేపథ్యంలో వికారాబాద్ జిల్లా నుండి మూడు బస్సులలో మొత్తం 139 మంది అభ్యర్థులు మరియు నోడల్ ఆఫీసర్ లు పోలీస్ సిబ్బంది తో కలిసి బయలు దేరారని అయన తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఏ ఓ పర్వీన బేగం, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దళితుల సమాధులు తవ్వి అస్థికలు మాయం చేసిన రియల్టర్

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి మాయాజాలం సమాధుల, అస్తికలు మాయమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. డబిల్ గూడ గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరికొంత మంది వ్యక్తులతో కలిసి, రాత్రికి రాత్రే, జన్యుపాగ బాలమణి కి చెందిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేయడంపై ఆమె బోరున విలపించింది. 2006 సంవత్సరంలో 3 ఎకరాల 5 గుంటల భూమిని అమ్మగా, సమాధుల కోసం ఒక గుంట భూమిని వదులుకున్నారు. ఆ ఒక్క గుంట భూమినిరియల్ ఎస్టేట్ వారికి,ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడని ఆమె కన్నీటి పర్యంతమయింది. అత్త మామ, భర్తకు సంబంధించిన సమాధులను ధ్వంసం చేసి అస్థికలను మాయం చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. దళితులమనే రియల్ ఎస్టేట్ యాజమాన్యం ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. మా కుటుంబ సభ్యుల సమాధులను కూల్చి అస్థికలను మాయం చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఉన్నతాధికారులకు వేడుకున్నారు.

## పర్మిషన్ లేకుండా భవన నిర్మాణం.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాఅధికారులు

**జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు**

**హైదరాబాద్ :** పర్మిషన్ లేకుండా ఏడు అంతస్తుల భవన నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కడారి గంగారం ఆరోపించారు.ఈ మేరకు జిహెచ్ఎంసి శేర్లింగంపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మాదాపూర్ గుట్టల బేగంపేట జిహెచ్ఎంసి సర్కిల్ 20 కొండాపూర్ లో 300 గజాల స్థలంలో ఏడంతస్తుల భవనాన్ని నిర్మాణం మా ఇంటి పక్కన నిర్మాణం చేస్తున్నారని, అతని ద్వారా మాకు ఇబ్బంది కలుగుతుందన ఐ పేర్కొన్నారు. మా ఇంటి లోపల సిమెంటు అలాగే ఇటుకలు పడుతున్నాయి మేము ఎన్నిసార్లు చెప్పినా నాకు డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 20 మాకు తెలుసు అని దబాస్తూ ఏవ్వరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. తమరి పేరు చెప్పి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే తమరుఅతనిపై చంర్యాలు తెసుకోవాలని, పనులు ఆపివేయించి మాకు ఇబ్బంది కలుగకుండా చూడాలని గంగా రాం విజ్ఞప్తి చేసారు.

## సమాజ పోకడల దర్పణం బంగారు తీగ నవల

**తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి**

**హైదరాబాద్ :** మానవ సమాజంలోని మంచి చెడులను ఎంచి చూపిస్తూ జీవన పరమార్థం మంచితోనే సార్ధకత నొందుతుందని డాక్టర్ తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు కె వి రామణాచారి అన్నారు. కమలాకృష్ణ కళా కౌముది సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత వీరపూర్ణ చందర్రావు రచించిన 'బంగారు తీగ' నవల ఆవిష్కరణ కార్యక్రమం మాసబ్ ట్యాంక్ నఫీజ్ మంజీల్లో జరిగింది.ప్రమ్ముఖ సాహితి వేత్త డాక్టర్ జయ రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ డాక్టర్ కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి 'బంగారు తీగ' గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడు తూ వ్యసనాల నుంచి దుర్మార్గాల నుంచి మనిషి మనిషి సత్కారం వైపు వెళ్ళినప్పుడే జాతికి శ్రేయస్సు చేకూరుతుందన్నారు మాదక ద్రవ్యాల వాడకాన్ని ధైర్యంగా నిరోధించి మంచి మార్గాన పయనింపజేసే కథానాయకుడి పాత్ర అభినందనీయం అన్నారు. ఈ సభలో సాహితి కిరణం పత్రిక ఆధిపతులు కొత్తూరు సుబ్బారావు, జయలక్ష్మి దంపతులు అతిథులుగా పాల్గొని గ్రంథ విశిష్టతను వివరించారు. గ్రంధకర్త వీరపూర్ణ చందర్రావును ఈ సందర్భంగా అతిథులు ఘనంగా సత్కరించారు.గ్రంధకర్త తన స్పందన తెలియజేస్తూ డాక్టర్ పొతుకుచి రాంబశివరావు ఇచ్చిన స్ఫూర్తి ప్రోత్సహంతోనే తన నవల ప్రస్థానం ప్రారంభమైందని వారికి నివాళులర్పించారు. సభా కార్యక్రమానికి ముందు బ్రాహ్మణపల్లి జయరాములు అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనంలో లలిత చండీ, పెద్దూర్ వెంకట దాసు, పనిభూషణ్, డాక్టర్ లలిత వాణి, డాక్టర్ కోదాడ రరుణ, గొల్లపల్లి ఆంజనేయులు, కే లలిత, డాక్టర్ నాగేశ్వరరావు, ఉమ్మడి సింగ్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

## శవాలను తీసే దిక్కులేదు

**ఎస్ఎల్బీసీ ని పూర్తి చేస్తామంటున్నారు**

**నల్గొండ :** మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యల పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. ఎస్సెల్బీసీ పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రగల్భాలు పలుకుతుంది. వందల టీఎంసీల కృష్ణా నీళ్ళు సముద్రం పాలవుతుంటే కాంగ్రెస్ వల్లే ఎస్సెల్బీసీ , ఉదయ సముద్రం ఖాళీగా ఉన్నాయని అన్నారు. చనిపోయిన కార్మికుల శవాలని తీయలేని చేతగాని వాళ్ళు ఎస్సెల్బీసీ పూర్తి చేస్తామంటున్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో బీజేపీలో కలిసేందుకే కోమటిరెడ్డి , సీఎం లైన్ చేసుకుంటున్నారు. సీబీఐ కి ఇచ్చి తమకు చేతగాదని నిరూపించారు. దర్యాప్తు సంస్థలు బీజేపీ జేబు సంస్థలని రాహుల్ గాంధీ అంటుంటే సీఎం సిగ్గులేకుండా సీబీఐ విచారణ కోరుతున్నాడు. సీబీఐ , ఎఫ్బీఐ , మోసాద్ లచే విచారణ చేసినా భయపడేది లేదని అన్నారు.

## కొత్త జీఎస్టీతో కేంద్రానికి 3700కోట్ల నష్టం

**హైదరాబాద్ :** దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే భారం చాలా స్వల్పమేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తన తాజా పరిశోధన నివేదికలో వెల్లడించింది. ఇటీవల జీఎస్టీ మండలి తీసుకున్న రేట్ల హేతుబద్ధీకరణ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఏటా కేవలం రూ. 3,700 కోట్ల మేరకే ఆదాయం తగ్గుతుందని అంచనా వేసింది. ఈ మొత్తం చాలా తక్కువ కావడంతో ద్రవ్య లోటుపై ఎలాంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది.ఇటీవల జరిగిన 56వ జీఎస్టీ మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఉన్న 5%, 12%, 18%, 28% అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేశారు. దీని స్థానంలో 5%, 18% అనే రెండు శ్లాబులతో పాటు కొన్ని ఎంపిక చేసిన వస్తు, సేవలపై 40% డీ-మెరిట్ రేటును ప్రవేశపెట్టారు.

బిజినెస్

# ఊహించని రీతిలో స్టాక్ మార్కెట్లు

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు




ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హెల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జులై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జీఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

## జీఎస్టీ 2.0 సంస్కరణలు

### వినియోగ ఆధారిత వృద్ధికి చోదక శక్తి



జీఎస్టీ కౌన్సిల్ తాజా రేట్ల తగ్గింపు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ గురువారం ప్రకటనలో తెలిపారు. కంపెనీ రిటైల్ విభాగంలోని అన్ని వస్తువులపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) రేట్ల తగ్గింపును అమలు చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకున్న జీఎస్టీ 2.0 సంస్కరణలను ముఖేష్ అంబానీ ప్రశమించారు. ఈ చర్యలు వినియోగ ఆధారిత వృద్ధికి చోదక శక్తిగా అభివర్ణించారు. జీఎస్టీ హేతుబద్ధీకరణ వల్ల వినియోగదారులకు ఉత్పత్తులు, సేవలు మరింత సరసమైనవిగా మారుతాయని, వ్యాపారాలకు కూడా నిర్వహణలోని సంక్లిష్టతను తగ్గిస్తాయని అన్నారు. పన్ను తగ్గింపు ఫలితంగా రిటైల్ రంగంలో వినియోగాన్ని పెంచేందుకు ఉత్ప్రేరకంగా ఉంటుందని, ముఖ్యంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టేందుకు ఇది కీలకమని అంబానీ తెలిపారు. పన్ను తగ్గింపును వినియోగదారులకు అందించేందుకు రిలయన్స్ రిటైల్ కట్టుబడి ఉందని రిలయన్స్ రిటైల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ అన్నారు. ఈ సంస్కరణల ప్రయోజనాలను కస్టమర్లకు పారదర్శకంగా, తక్షణం అందేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు.

### 16 పైసల నుంచి రూ. 41 కి పెరిగిన షేర్ ధర..

స్టాక్ మార్కెట్లలో కొన్ని స్టాక్స్ అద్భుతం చేస్తుంటాయి. ఊహించని రీతిలో అనతి కాలంలోనే పెరుగుతూ కాసుల పంట పండిస్తుంటాయి. అయితే ఇక్కడే మనం ఏ స్టాక్ ఎప్పుడు ఎందుకు పెరుగుతుందో అంచనా వేయగలగాలి. ఇందు కోసం.. స్టాక్ మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలిస్తుండాలి. ఏదో ఎవరో చెప్పారని గుడ్డిగా నమ్మి ఇన్వెస్ట్ చేయవద్దు. నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. మరీ ముఖ్యంగా ఆయా కంపెనీల నుంచి వచ్చేటువంటి ప్రకటనలు, ఫలితాలు, పెట్టుబడి వ్యూహాలు ఇలా అన్నింటినీ పరిశీలిస్తూ జాగ్రత్తగా పెట్టుబడి చేయాల్సి ఉంటుంది. ఇంకా స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే.. దీర్ఘకాలం మంచి రిటర్న్స్ వస్తుంటాయన్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఆయా కంపెనీలు ప్రకటించే బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్, డివిడెండ్ ఇలా పలు కారణాల వల్ల అదనపు లాభాలు ఉంటాయని చెప్పొచ్చు. అందుకే వీటిని పరిగణనలోకి తీసుకోవడం మంచిది. ఇప్పుడు మనం.. దీర్ఘ కాలంలో ఇన్వెస్టర్ల సంపదను భారీగా పెంచిన ఒక స్టాక్ గురించి తెలుసుకుందాం. అదే హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్లో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నప్పటికీ ఈ స్టాక్ రాణించింది. ఈ కంపెనీ ను నమ్ముకొని ఇన్వెస్ట్ చేసి హెల్డ్ చేసిన వారికి కాసుల వర్షం కురిపించింది. ఈ స్టాక్ ధర ఒకప్పుడు పైసల్లో ఉండేది. అక్కడినుంచి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. 2015 సెప్టెంబర్ నెలలో.. కేవలం 16 పైసలుగా ఉన్న షేరు ధర.. అక్కడినుంచి ఏటా మల్టీ బ్యాగర్ రిటర్న్స్ ఇస్తూ వచ్చింది. ఇప్పుడు దీని ధర రూ. 41.40 వద్ద ఉంది. ఈ క్రమంలో.. అప్పుడు స్టాక్ కొనుగోలు చేసిన వారికి కళ్లుచెదిరే రాబడి



ఇచ్చింది. అంటే 10 సంవత్సరాల కిందట ఇందులో ఒకేసారి రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు రూ. 2.59 కోట్లు వచ్చాయి. 2024లో ఈ కంపెనీ 1:10 రేషియోలో బోనస్ షేర్లు ప్రకటించింది. అంటే ఇన్వెస్టర్ దగ్గర 10 ఈక్విటీ షేర్లు ఉంటే.. వారికి దానిపై ఒక్కో షేరు ఉచితంగా లభించేది. దీని వల్ల స్టాక్ ధర తగ్గి మరింత అందుబాటులోకి వచ్చింది. గురువారం సెషన్.. ఈ స్టాక్ ధర స్వల్పంగా పెరిగి రూ. 41.40 వద్ద స్థిరపడింది. గత ఐదేళ్లలో మరింత ఎక్కువగా ఏకంగా 41,130 శాతం పెరిగినా.. ఏడాది నుంచి చూస్తే పడిపోతోంది. ఏడాదిలో ఈ స్టాక్ 17 శాతం తగ్గింది. నెలలో 10 శాతం, 6 నెలల్లో 20 శాతం పతనమైంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 63.90 కాగా.. కనిష్ట ధర రూ. 32 గా ఉంది. ఇక కంపెనీ మార్కెట్ విలువ చూస్తే రూ. 948.78 కోట్లుగా ఉంది.

# వినియోగదార్లకు జీఎస్‌టీ ప్రయోజనాలు

జీఎస్‌టీ రేట్ల మార్పు వల్ల కలిగే పూర్తి ప్రయోజనాలను వినియోగదార్లకు కచ్చితంగా బదలాయించాలని పరిశ్రమకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి మంత్రి పీయూశ్ గోయల్ సూచించారు. స్వాతంత్ర్యం వచ్చాక.. అతిపెద్ద సంస్కరణ ఇదేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్‌టీ సంస్కరణల వల్ల దాదాపు అన్ని రంగాల్లోనూ గిరాకీ పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. గురువారమిక్కడ జరిగిన మెడ్‌టెక్ ఎక్స్‌పో, ఐఫెక్స్ 2025, భారత్ న్యూట్రావర్స్ ఎక్స్‌పో 2025లో ఆయన మాట్లాడారు. ‘వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047 కల్లా ప్రస్తుత 4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ నుంచి 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరుతుంది. జీఎస్‌టీ సంస్కరణలతో రైతు నుంచి ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈల వరకు పలు రంగాలపై ప్రభావం కనిపిస్తుంది. దేశంలోని ప్రతీ వినియోగదారుకు లబ్ధి చేకూరుతుంది. 140 కోట్ల మంది పౌరులకు నాణ్యమైన జీవితాన్ని ఈ దీపావళి కానుక ఇస్తుంద’న్నారు. మేం బదిలీ చేస్తాం: దాదాపు ఎఫ్‌ఎమ్‌సీజీ కంపెనీలన్నీ వినియోగదార్లకు ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని చెప్పాయి. మదర్‌డెయిరీ కూడా తమ అన్ని ఉత్పత్తులపై జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేస్తామని తెలిపింది. తోలు ఉత్పత్తులపై పన్ను రేటును 12% నుంచి 5 శాతానికి తగ్గించిన నేపథ్యంలో, రూ.1,000లోపు ఉత్పత్తులపై ఈ ప్రయోజనాన్ని గడువుకన్నా ముందే వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు బాటా తెలిపింది. 22 దాకా కొనుగోళ్లు ఆపాలా?: సబ్బుల నుంచి చిన్న కార్ల వరకు సుంకాలు తగ్గిన నేపథ్యంలో.. కారు కానీ టీవీ కానీ కొనాలంటే ఈ నెల 22 వరకూ ఆగాలా? అన్న అనుమానం రావొచ్చు. దీనిపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. ‘చట్టప్రకారం.. 22 నుంచే ఇన్‌వాయిస్‌లలో సవరించిన జీఎస్‌టీ రేటు కనిపిస్తుంది. ఆ తేదీ తర్వాత పంపిణీదార్ల వద్ద ఏదైనా పెండింగ్‌లో ఉన్నా కూడా రిటైలర్లు మాత్రం పాత రేటును ఛార్జీ చేయలేరు.



అయితే వినియోగదార్లు, తగ్గిన రేట్లను పరిశీలించుకుంటే మంచిద’ని చెబుతున్నారు. 21 వరకూ ప్రస్తుత రేట్లు ఉంటాయి కాబట్టి.. దాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

స్పోర్ట్స్

# కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్.. ఓపెనర్లుగా బాబర్ ఆజం, జైశ్వాల్

ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో అబుదాబి వేదికగా అఫ్గానిస్తాన్, హాంకాంగ్ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీ కోసం భారత జట్టు కూడా యూఏఈ గడ్డపై అడుగు పెట్టింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత బృందం.. శుక్రవారం సాయంత్రం దుబాయ్‌లోని ఐసీసీ ఆకాడమీలో తొలి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనుంది. టీమిండియా తమ మొదటి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న దుబాయ్ వేదికగా యూఏఈతో తలపడనుంది. అయితే ఈ ఖండాంతర టోర్నీకి చాలా మంది స్టార్ ప్లేయర్లు దూరమయ్యారు. ముఖ్యంగా భారత జట్టులో కీలక ఆటగాళ్లు యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్.. పాక్ జట్టులో మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, నషీంలకు చోటు దక్కకపోవడం అందరని ఆశ్చర్యపరిచింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న జైశ్వాల్‌ను సెలక్టర్లు స్టాండ్‌బై జాబితాలో చేర్చారు. అయ్యర్‌ను అయితే పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పటికి భారత జట్టు సెలక్షన్‌పై విమర్శలు వస్తూనే



ఉన్నాయి. అయితే ఆసియాకప్‌కు ఎంపిక కాని ఆటగాళ్లతో కూడిన ప్లేయింగ్ ఎలెవన్ జాబితా ఒకటి సోషల్ మీడియాలో వైరలవుతోంది.

### కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్..

ఈ ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత్ నుంచి యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్‌కు చోటు దక్కగా.. పాక్ నుంచి రిజ్వాన్, బాబర్, కమ్రాన్ గుఆల్, నసీం షాకు అవకాశమిచ్చారు. అదేవిధంగా బంగ్లాదేశ్ నుంచి మెహది హసన్ మిరాజ్, నహిద్ రాణా.. శ్రీలంక నుంచి ఏంజులో మాథ్యూస్ ఈ తుది జట్టులో ఉన్నారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. ఓపెనర్లుగా జైశ్వాల్, బాబర్ ఆజం ఉండగా.. ఫస్ట్ డౌన్‌లో అయ్యర్‌కు ఛాన్స్ దక్కింది. ఇక మూడో స్థానంలో రిజ్వాన్, నాలుగో స్థానంలో కమ్రాన్ గులాం ఉన్నారు. ఆల్‌రౌండర్ల కోటాలో మాథ్యూస్, మెహది హసన్ మిరాజ్, సుందర్‌లకు అవకాశం దక్కింది. ఫాస్ట్ బౌలర్లగా నసీం షా, సిరాజ్, రాణాలకు చోటు లభించింది.

యశస్వి జైస్వాల్, బాబర్ ఆజం, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్, కమ్రాన్ గులామ్, ఏంజెలో మాథ్యూస్, మెహిదీ హసన్ మిరాజ్, వాషింగ్టన్ సుందర్, నసీమ్ షా, మహ్మద్ సిరాజ్, నహిద్ రాణా

## ఇంగ్లండ్‌కు డేంజర్ బెల్స్.. వన్డే వరల్డ్ కప్‌కు డైరెక్ట్ ఎంట్రీ కష్టమే!?

ఐసీసీ వన్డే ప్రపంచకప్-2027కు ఇంగ్లండ్ జట్టు నేరుగా ఆర్హత సాధిస్తుందా? లేదా క్వాలిఫయింగ్ రౌండ్‌లో ఆడుతుందా? అన్న చర్చ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. ఇటీవల కాలంలో ఇంగ్లండ్ జట్టు దారుణ ప్రదర్శన ఇందుకు కారణం. టీ20, టెస్టుల్లో పర్వాలేదన్పి స్తున్న ఇంగ్లీష్ జట్టు.. వన్డేల్లో మాత్రం పూర్తిగా తెలిపోతుంది. 2019 ఛాంపియన్స్ అయిన ఇంగ్లండ్ ప్రస్తుతం వరుస ఓటములతో సతమతమవుతోంది. తాజాగా గురువారం లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి పాలైంది. దీంతో 2-0 తేడాతో బ్రూక్ సేన సిరీస్‌ను కోల్పోయింది. 1998 తర్వాత సౌతాఫ్రికాపై ఇంగ్లండ్ వన్డే సిరీస్‌ను కోల్పోడం ఇదే తొలిసారి. వన్డే ప్రపంచకప్-2023 తర్వాత ఇప్పటివరకు 21 వన్డేలు ఆడిన ఇంగ్లండ్ కేవలం 7 మాత్రమే గెలిచింది. ఈ ఫలితాలు బట్టి వన్డే ఫార్మాట్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో కూడా ఇంగ్లండ్ గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది. దీంతో జోస్ బట్లర్ కెప్టెన్సీ తప్పుకొన్నాడు. అతడి స్థానంలో యువ హ్యారీ బ్రూక్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయినప్పటికి ఇంగ్లీష్ జట్టు తలరాత మారలేదు. ఇప్పుడు సౌతాఫ్రికాతో సిరీస్‌ను కోల్పోవడంతో 2027 వరల్డ్ కప్ కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను ఇంగ్లండ్ సంక్లిష్టం చేసుకుంటుంది. వన్డే ప్రపంచకప్-2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. వీటిని రెండు




గ్రూపులుగా విభజిస్తారు. ప్రతీ గ్రూపులో ఏడు జట్లు చొప్పున ఉంటాయి. ఇందులో ఎనిమిది జట్లు ర్యాంకింగ్, మరో రెండు జట్లు ఆతిథ్య హెూదాలో అర్హత సాధిస్తాయి. మరో నాలుగు జట్లు క్వాలిఫయర్ రౌండ్స్ నుంచి ప్రధాన టోర్నీలో అడుగుపెడతాయి. ఆతిథ్య హెూదాలో దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్ అర్హత సాధిస్తాయి. అయితే నమీబియా ఆతిథ్యమిస్తున్నప్పటికి ఇంకా ఐసీసీ సభ్య దేశం కాకపోవడంతో క్వాలిఫయర్స్ ఆడాల్సిందే.

### ఆఖరి స్దానంలో ఇంగ్లండ్..

ఇక ప్రస్తుతానికి ఐసీసీ వన్డే ర్యాకింగ్స్‌లో టాప్-8లో భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. సౌతాఫ్రికా ఎలాగో నేరుగా ఆర్హత సాధిస్తుంది కాబట్టి ర్యాంకింగ్‌తో సంబంధం లేదు. అయితే ఇంగ్లండ్ మాత్రం 86 రేటియింగ్ పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ తర్వాతి స్థానంలో వెస్టిండీస్(80), బంగ్లాదేశ్(77) ఉంది. ఇంగ్లండ్, విండీస్, బంగ్లాదేశ్‌కు మధ్య పెద్దగా రేటింగ్ పాయింట్లు తేడా లేవు. ఇప్పటినుంచి అయినా ఇంగ్లండ్ వన్డేల్లో మెరుగైన ప్రదర్శన చేయకపోతే పదో స్థానానికి పడిపోతుంది. దీంతో ఇంగ్లీష్ జట్టు క్వాలిఫయర్స్ ఆడాల్సి వుంటుంది. ఒకవేళ రాబోయో సిరీస్‌లలో విజయాలు సాధిస్తే ఇంగ్లండ్ నేరుగా ఆర్హత సాధిస్తుంది. ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంక, భారత్‌తో సిరీస్‌లో ఆడనున్నారు. శ్రీలంకతో రెండు సార్లు వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ తలపడనుంది.

## ఏడో వరల్డ్ కప్‌పై గురి.. ఆల్‌రౌండర్లతో వచ్చేస్తున్న ఆస్ట్రేలియా..!



ఐసీసీ టోర్నీల్లో తిరుగులేని ఆస్ట్రేలియా మరోసారి వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుసార్లు విజేతగా నిలిచిన ఆసీస్ పటిష్టమైన స్క్వాడ్‌తో భారత్‌కు వస్తోంది. అలీసా హేలీ కెప్టెన్‌గా శుక్రవారం సెలెక్టర్లు పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఎప్పటిలానే ఇప్పుడు కూడా మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ డార్సీ బ్రౌన్, జార్జియా వరేహమ్‌లను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ‘వరల్డ్ కప్ స్క్వాడ్ ఎంపికలో మేము అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకున్నాం. భారత్, శ్రీలంకలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలుసు. అందుకే.. సోఫీ మొలినెక్స్‌కు స్క్వాడ్‌లో చోటిచ్చాం. గాయం నుంచి కోలుకుంటున్న ఆమె వరల్డ్ కప్ వరకూ ఫిట్‌నెస్ సాధిస్తుందనే నమ్మకం మాకుంది అని ఆస్ట్రేలియా జాతీయ సెలెక్టర్ షాన్ ఫ్లెగ్లర్ వెల్లడించాడు. ప్రపంచ కప్‌లో అధిపత్యం చెలాయించే ఆసీస్ ఈసారి కూడా మెగా టోర్నీకి పక్కా ప్లాన్‌తో వస్తోంది. టాపార్డర్‌లో దంచికొట్టేందుకు అలీసా హేలీ, డార్సీ బ్రౌన్, ఫొబే లిచ్‌ఫీల్డ్ ఉన్నారు. తహ్లియా మెక్‌గ్రాత్, జార్జియా వరేహం, ఎలీసా పెర్రీ, అషే గార్డ్‌నర్ ఆల్‌రౌండర్లుగా ఇరగదీయడం ఖాయం. మేఘన్ షట్, సథర్‌లాండ్, జార్జియా వొల్‌తో కూడిన పేస్ దళం కూడా పటిష్టంగానే ఉంది. ఆస్ట్రేలియా స్క్వాడ్ : అలీసా హేలీ(కెప్టెన్), తహ్లియా మెక్‌గ్రాత్(వైస్ కెప్టెన్), డార్సీ బ్రౌన్, అషే గార్డ్‌నర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలనా కింగ్, ఫొబే లిచ్‌ఫీల్డ్, సోఫీ మొలినెక్స్, బేత్ మూనీ, ఎలీసా పెర్రీ, మేగన్ షట్, అనాబెల్ సథర్‌లాండ్, జార్జియా వొల్, జార్జియా వరేహమ్. వరల్డ్ కప్ ముందు భారత జట్టుతో ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం వరల్డ్ కప్ స్క్వాడ్‌కు అదనంగా మరో ఇద్దరిని తీసుకున్నారు. ఆల్‌రౌండర్ చార్లీ నాట్, వికెట్ కీపర్ %-% బ్యాటర్ అయిన నికొలే ఫాల్టమ్‌ను ఎంపిక చేశారు. ఈ ఇద్దరూ వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభం కాగానే స్వదేశానికి బయల్దేరుతారు. మెగా టోర్నీ లీగ్ దశలో అక్టోబర్ 1న న్యూజిలాండ్‌తో ఆసీస్ తలపడనుంది. ఇప్పటివరకూ ఆస్ట్రేలియా 1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022లో వలర్డ్ కప్ ట్రోఫీని ముద్దాడింది.

# ఓటీటీలో హారర్, కామెడీ సినిమా.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'బకాసుర రెస్టారెంట్'.. ఆగష్టు 8న థియేటర్‌లోకి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఎస్‌జే శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటించాడు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. 'బకాసుర రెస్టారెంట్' హారర్, థ్రిల్లర్, మైథాలజీ కాన్సెప్ట్‌తో స్టోరీ ఉంటుంది. అయితే, ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కాలేదు. కానీ, ఓటీటీ ప్రేక్షకులకు నచ్చే ఛాన్స్ ఉంది. సెప్టెంబర్ 12న 'సన్‌నెక్స్ట్' (%ాబఅ చీఞ%)లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. మన స్నేహితుడు అనివార్య కారణాల వల్ల మనకు దూరమైతే ఎంతటి బాధ ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఆపై కామెడీ ఎటూ ఉండటంతో ఓటీటీ ప్రేక్షకులకు మంచి కాలక్షేపాన్ని ఇచ్చే సినిమా అని చెప్పవచ్చు. పరమేశ్వర్(ప్రవీణ్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నలుగురు స్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటూ ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఆ జాబ్ చేస్తుంటాడు. ఎప్పటికైనా ఓ రెస్టారెంట్ పెట్టాలనేది ఆయన కోరిక. ఓ సారి తన కోరికనే స్నేహితులతో పంచుకోగ.. డబ్బుల కోసం యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లే మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఓ హౌస్ట్ హౌస్‌కి వెళ్తారు. అక్కడ వీరికి ఒక తాంత్రిక పుస్తకం దొరుకుతుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించుకోవాలనుకుంటారు. అందులో రాసి ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా.. నిమ్మకాయలోకి 200 ఏళ్ల క్రితం నాటి ఆత్మ వస్తుంది. ఆ ఆత్మకు ఆకలి ఎక్కువ. ఇంట్లో ఉన్న ఫుడ్ అంతా తినేస్తుంది. ఆ నిమ్మకాయలో ఉన్న ఆత్మను కట్టడి చేసేందుకు ప్రయత్నించగా.. పరమేశ్వర్ రూమ్‌లోకి వచ్చిన అంజిబాబు(ఫణి) శరీరంలోకి వెళ్తుంది. అంజిబాబు శరీరాన్ని ఆవహించిన ఆత్మను పొగొట్టేందుకు పరమేశ్వర్ గ్యాంగ్ చేసిన ప్రయత్నాలు ఏంటి? బక్క సూరి(వైవా హర్ష) ఎవరు? రెస్టారెంట్ పెట్టాలన్న పరమేశ్వర్ కోరిక నెరవేరిందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా




ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు. ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.



# హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహిత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# ఓనం స్పెషల్.. దిల్ రాజు భార్య చీరకట్టులో మెరిసిపోయిందిగా..!

ఈ ఏడాది సెప్టెంబర్ 5న మూడు పండుగలు ఒకేసారి రాగా, దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. నేడు ఉపాధ్యాయ దినోత్సవం, మిలాద్-ఉన్-నబి, కేరళ రాష్ట్రంలో ఓనం.. ఈ మూడు వేడుకలు ఒకే రోజు రావడం విశేషం. ఇందులో ఓనం పండుగ కేరళలో చాలా ఫేమస్. కేరళలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగని మలయాళీలు చాలా సంతోషంగా జరుపుకుంటారు. అయితే ఈ పండుగ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య తేజస్వినీ ఎంతో అందంగా ముస్తాబై సోషల్ మీడియాలో మెరిసింది. కేరళ ట్రెడిషనల్ వైట్ అండ్ గోల్డ్ చీరకట్టులో తేజస్వినీ ఆకట్టుకుంది. తన పండుగ లుక్ ఫొటోలు సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ, అందరికీ "ఓనం శుభాకాంక్షలు" తెలిపింది. ఓనం పండుగను పురస్కరించుకుని పలువురు సినీ ప్రముఖులు కూడా బ్యూటీఫుల్ మూమెంట్స్ ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నారు. తేజస్విని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. "అందం అంటే ఇదే", "సింపుల్ అండ్ ఎలిగెంట్", "మలయాళ అమ్మాయి అనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. గతంతో పోలిస్తే తేజస్వినీ ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా మారింది. తన పర్సనల్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటోంది. ఓనం అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది కేరళ సంస్కృతి, సంప్రదాయం. ఇది మహాబలి చక్రవర్తి ఆగమనాన్ని స్వాగతించే సందర్భం. సంప్రదాయ వస్త్రధారణ, పూకలం (పూల ముగ్గులు), సద్య (విందు భోజనం)లతో మలయాళీలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ విధంగా, దిల్ రాజు భార్య తేజస్వినీ తన ట్రెడిషనల్ లుక్‌తో ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫోటోలు లేదా వీడియోలు షేర్ చేసేది తేజస్విని. కానీ ఇప్పుడు ఆవిడ పర్సనల్ ఫోటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు. అవి తెగ వైరల్ అవుతున్నాయి.



Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108